ప్రజాశక్తి

ఆదివారం 24 సెప్టెంబర్ 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ఉత్తమ స్థాయిలో విద్యా ప్రమాణాలు

◆ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలపై దృష్టి పెట్టండి ◆ అర్హులకు జగనన్న ఇళ్లు అందేలా చూడండి

◆ జెడ్‌పి ఛైర్‌పర్సన్ సుభద్ర

సమావేశంలో మాట్లాడుతున్న జెడ్‌పి ఛైర్‌పర్సన్ సుభద్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యాప్రమాణాలు ఉత్తమ స్థాయిలో ఉండాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆమె అధ్యక్షతన 1 నుంచి 7 వరకు స్థాయీ సంఘాల సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరిగేటట్లు విద్యాశాఖ కృషి చేయాలని కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. జగనన్న హౌసింగ్ కాలనీల్లో నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ జగనన్న ఇళ్లు అందేటట్లు చూడాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. అనంతగిరి సిపిఎం జెడ్‌పిటిసి దీసరి గంగరాజు మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో ప్రధానమంత్రి అవాస్ యోజన గృహ నిర్మాణాల తీరును వివరించారు. గిరిజన ప్రాంతాల్లో ఒక్కో ఇంటికీ ఇస్తున్న రూ.లక్షా 80 వేలు సరిపోవడం లేదని, రూ.3 లక్షలా 50 వేలకు పెంచి ఇవ్వాలని కోరారు. ఏజెన్సీలో సిమెంట్ గొడౌన్లు పెట్టి సిమెంట్‌ను లబ్ధిదారులకు తక్కువ ధరకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. డిఆర్‌డిఎ నుంచి రుణాలు ఇవ్వడం, నిధులు ఖర్చు పెట్టే విషయం ప్రజాప్రతినిధులకు మిగతా 2లో..

సమస్యలు వివరిస్తున్న సిపిఎం అనంతగిరి జెడ్‌పిటిసి గంగరాజు

బహుళ ప్రాజెక్టులతో విశాఖ అభివృద్ధి

◆ పెరగనున్న విఎంఆర్‌డిఎ పరిధి

◆ త్వరితగతిన మెట్రో రైలు ప్రాజెక్టు పనులు

◆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి

అధికారులకు సూచనలిస్తున్న జవహర్ రెడ్డి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ దేశంలోనే అత్యంత కీలకమైన నగరం విశాఖపట్నమని, బహుళ ప్రాజెక్టులతో దీని అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి అన్నారు. వేల కోట్లతో విఎంఆర్‌డిఎ పరిధిలోని మూడు జిల్లాల్లో చేపట్టబోయే పలు ప్రాజెక్టుల రూపకల్పన, అభివృద్ధి, సంబంధిత అంశాలపై స్థానిక విఎంఆర్‌డిఎ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్, జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ, మెట్రో ఎమ్‌డి రావు, తదితర అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. బహుళ ప్రాజెక్టులతో విశాఖ రూపురేఖలు మారిపోనున్నాయని, పక్కా మాస్టర్ ప్లాన్‌తో ముందుకెళ్లాలని అధికారులకు సూచించారు. ఈ క్రమంలో విఎంఆర్‌డిఎ పరిధిలో చేపట్టబోయే ప్రాజెక్టులు, మెట్రో రైలు కారిడార్ గురించి పిపిటి ద్వారా జిల్లా కలెక్టర్, జివిఎంసి కమిషనర్ వివరించారు. ఈ సందర్భంగా జవహర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో గుర్తించదగిన మహా నగరాల జాబితాలో విశాఖపట్నం ఉండటం గమనించాలన్నారు. పచ్చదనానికి, పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ బృహత్ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఇప్పుడున్న విఎంఆర్‌డిఎ పరిధి సుమారు 2,456 చదరపు కిలోమీటర్ల మేర పెరగనుందని తెలిపారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని తాగునీటి ప్రాజెక్టులను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. బీచ్ కారిడార్‌లో భాగంగా కాపులుప్పాడ వద్ద సిగ్నేచర్ టవర్, ఆధునిక వసతులతో కూడిన కన్వెన్షన్ సెంటర్ నిర్మించాలన్నారు. అదే ప్రాంతంలో నేషనల్ హిస్టరీ మ్యూజియం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాజెక్టుల అభివృద్ధికి సంబంధించిన భూసేకరణలో వీలుంటే గుజరాత్ మోడల్‌ను మిగతా 2లో..

పెనుగులాటలో బటన్ నైఫ్ తగిలి యువకుడు మృతి

▶ వార్త 3లో..

'ఉక్కు' రక్షణ యాత్రను జయప్రదం చేయండి

▶ వార్త 6లో..

జిపిఎస్‌ను అంగీకరించం : యుటిఎఫ్

▶ వార్త 5లో..

తంగరాజన్‌కు ట్రోఫీ, నగదు బహుమతి అందజేస్తున్న అతిథులు

ముగిసిన అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నీ

ప్రజాశక్తి - ఆరిలోవ : విశాఖ నగరంలోని ముడసర్లోవ పార్కు వద్దగల ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్‌లో జరుగుతున్న పిజిటిఐ అంతర్జాతీయ గోల్ఫ్ పోటీలు శనివారంతో ముగిశాయి. చివరి రోజు కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి, ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ అధ్యక్షులు జి.శ్రీనివాసన్ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు ట్రోఫీ అందజేశారు. నాలుగు రోజులుగా జరుతున్న పోటీల్లో చివరకు నాలుగో రౌండ్‌లో మొదటి స్థానంలో నిలిచిన శ్రీలంకకు చెందిన ఎన్.తంగరాజన్‌కు రూ.15 లక్షల నగదును, ట్రోఫీని, రెండో స్థానంలో నిలిచిన చండీఘడ్‌కు చెందిన అక్షయ శర్మకు రూ.10 లక్షల నగదుతో పాటు ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా జవహర్ రెడ్డి మాట్లాడుతూ విశాఖ నగరంలో అంతర్జాతీయ గోల్ఫ్ పోటీలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి పోటీలు రాష్ట్రానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చి పెడతాయన్నారు. అంతకు ముందు ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ మిగతా 2లో..

విద్యుత్ భారాలపై 27న ఇపిడిసిఎల్ కార్యాలయం వద్ద ధర్నా

జయప్రదం చేయాలని వామపక్షాల పిలుపు

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న జగ్గునాయుడు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను నిరసిస్తూ ఈ నెల 27న విశాఖలోని ఎపిఇపిడిసిఎల్ సిఎమ్‌డి కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నట్లు వామపక్ష పార్టీల నాయకులు తెలిపారు. ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలపై వేసిన విద్యుత్ భారాలను తక్షణమే రద్దు చేయాలంటూ మద్దిలపాలెం పిఠాపురంకాలనీలో ఉన్న సిపిఎం విశాఖ జిల్లా కార్యాలయంలో శనివారం వామపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిఎన్.క్షేత్రపాల్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు వై.కొండయ్య, ఎంసిపిఐ జిల్లా కార్యదర్శి కె.శంకరరావు, సిపిఎం నాయకులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, వి.కృష్ణారావు, జివిఎన్. చలపతి, ఎంవి.త్రినాధరావు, పి.వెంకటరావు, పీతల అప్పారావు, అనపర్తి అప్పారావు, ఎస్.జ్యోతీశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్గునాయుడు మాట్లాడుతూ ట్రూఅప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు, స్లాబుల మార్పుతో విద్యుత్ వినియోగదారులపై రాష్ట్ర ప్రభుత్వం విపరీత భారాలు మోపిందన్నారు. విద్యుత్ బిల్లులు చెల్లించలేక ప్రజలు గగ్గోలు పెడుతున్నారని తెలిపారు. పరిశ్రమలు మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాపారాలు దెబ్బతిని, ఉపాధి తగ్గుతోందని అన్నారు. డిస్కమ్‌లకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిపై వడ్డీ కూడా ప్రజల నెత్తిన రుద్దడం దారుణమన్నారు. ఇళ్లకు, షాపులకు స్మార్ట్ మీటర్లు పెట్టబోతున్నారని, ప్రతి కనెక్షన్‌కు రూ.13 వేలు భారం పడనుందని తెలిపారు. ఇప్పటికే ప్రజలపై మూడేళ్ళ నుంచి వైసిపి ప్రభుత్వం విద్యుత్ భారాలను మోపుతోందన్నారు. ఎపిఇఆర్‌సి ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు వ్యతిరేకిస్తున్నా వాటిని లెక్కచేయకుండా భారాలు వేయడం సరైందికాదన్నారు. మోడీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు తెస్తే ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయకపోయినా మన రాష్ట్రంలో అమలు చేయడం సిగ్గుచేటన్నారు. రానున్న కాలంలో మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

ఉత్తమ స్థాయిలో విద్యా ప్రమాణాలు

తెలియడం లేదన్నారు. డప్పు కళాకారులకు పెన్షన్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. క్షేత్ర స్థాయిలో విద్యా విధానంలో మార్పు రావాల్సిన అవసరముందన్నారు. జెడ్‌పి నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు త్వరగా బిల్లులు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. విశాఖ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే జరుగుతున్న తీరును వివరించారు. ఈ స్థాయీ సంఘ సమావేశాల్లో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి పి.శ్రీరామమూర్తి, ఉప ముఖ్య కార్యనిర్వాహణాధికారి డి.సత్యనారాయణ, పలువురు జెడ్‌పిటిసిలు పాల్గొన్నారు.

27న ఇపిడిసిఎల్ కార్యాలయం వద్ద ధర్నా

విద్యుత్ ఛార్జీలపై ప్రతిఘటనోద్యమాన్ని మరింత ఉధృతం చేయనున్నామన్నారు.

తగరపువలస : తగరపువలసలోని సిపిఐ కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు హాజరై మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.50 వేల కోట్ల మేర భారం వేసిందని తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు ఎన్.ఆదినారాయణ, కానూరి రాంబాబు, మావూరి వీర్రాజు, మాజీ కౌన్సిలర్ టి.సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ : జివిఎంసి 7వ వార్డు పరిధి మల్లయ్యపాలెంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. 27న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పైడిరాజు, ఏరియా కార్యదర్శి వి.సత్యనారాయణ, ఎమ్‌డి బేగం, కె.మేఘరావు, జి.వేళంగిణిరావు, ఎంఎస్.పాత్రుడు, త్రినాథ్, రాంమహేష్, నారాయణరావు పాల్గొన్నారు.

బహుళ ప్రాజెక్టులతో విశాఖ అభివృద్ధి

అనుసరించాలన్నారు. జల ఉద్యానవనం, నగరంలో అంతర్గత రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టాలన్నారు. మంగమారిపేట వద్ద జల క్రీడలకు సంబంధించిన పార్కు నిర్మించాలని, వినూత్న క్రీడలను పరిచయం చేయాలని పేర్కొన్నారు. కైలాసగిరి కొండపై సైన్స్ సిటీని అభివృద్ధి చేయాలని, ముడసర్లోవ పార్కుతో పాటు మిగిలిన పార్కులను సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. వియంఆర్‌డిఎ మాస్టర్ ప్లాన్‌లో భాగంగా నీటి కొలనుల రూపు మారకుండా సరిహద్దులు గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్ధ చంద్రాకారంలో విశాఖ నగరాన్ని అనుసంధానించేలా రింగు రోడ్డును నిర్మించాలన్నారు. హైదరాబాద్‌లోని కళాభారతి మాదిరిగా స్థానిక కళావాణి ఇండోర్ స్టేడియాన్ని సుందరీకరించాలని చెప్పారు.

నాలుగు విభాగాలుగా మెట్రో ప్రాజెక్టు

లైట్ కారిడార్, మోడరన్ కారిడార్ పేర్లతో రూపొందుతున్న మెట్రో రైలు ప్రాజెక్టును వీలైనంత త్వరగా ప్రారంభించాలని జవహర్ రెడ్డి సూచించారు. నాలుగు విభాగాలుగా ప్రాజెక్టు రూపొందుతుందని తెలిపారు. మొదటిది స్టీల్‌ప్లాంట్ నుంచి కొమ్మాది జంక్షన్ వరకు, రెండోది గురుద్వార జంక్షన్ నుంచి పోస్ట్ ఆఫీస్ వరకు, మూడోది తాడిచెట్ల పాలెం నుంచి చినవాల్తేర్ వరకు, నాలుగోది కొమ్మాది నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు 76.90 కిలోమీటర్ల మేర వేయనున్నామని మెట్రో ఎమ్‌డి యుజె.రావు వివరించారు.

ముగిసిన అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నీ

కార్యదర్శి మంతెన సత్యనారాయణ రాజు మాట్లాడుతూ క్లబ్‌కు మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం - చిప్పాడ

రేఖా నెం. 23 / 2023 — **టెండరు ప్రకటన** — తేదీ.16-09-2023

విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం మండలం, చిప్పాడ గ్రామపంచాయతీ ఏరియాలో 2023-24 ఆర్థిక సంవత్సరమునకు ఈ దిగువ వివరించిన పనులు కొరకు, సీల్డు టెండరు ఆహ్వానించడమైనది. టెండరు తేది: 25-09-2023 మధ్యాహ్నం 12.00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 3.00 గంటలకు అప్పటికి హాజరగు టెండరు దారులు లేక వారి ఏజెంట్ల సమక్షంలో తెరువబడును. టెండరుదాఖలు చేయువారు విధిగా ధరావత్తు సొమ్ము చెల్లించి ఉండవలెను. ఖరారు కాబడిన టెండరుదారులు పంచాయతీ నిబంధనలను అనుసరించి 100/- రూపాయలు బాండు పేపరుపై అగ్రిమెంటు సమర్పించవలెను. టెండరు షరతులు మరియు టెండరు వేయు పనుల గూర్చి వివరములు ముందుగా ఈ కార్యాలయం పని వేళలయందు వచ్చి తెలుసుకొనగలరు.

వ.నెం.	పని వివరములు	చెల్లించవలసిన ధరావత్తు మొత్తం రూ॥లు
1.	గ్రామ పంచాయతీ ఏరియాలో పారిశుధ్య పనులు నిర్వహణకు ఆరుగురు, వాటర్ సప్లై పనులు నిర్వహణకు ఇద్దరు, వీధిదీపముల నిర్వహణకు ఇద్దరు, ఇతర పనులు నిమిత్తం-3, సిబ్బందితో నిర్వహించుటకు రేటు (పారిశుధ్య కార్మికులు మరియు పరివేకులు)	రూ 2000/-

గమనిక : (1) పై పనుల యొక్క టెండర్లు శ్రీ జిల్లా పంచాయతీ అధికారి, విశాఖపట్నం వారి అనుమతి ఉత్తర్వులకు లోబడి ఖరారు చేయుట జరుగును. **(2)** టెండర్లు ఏ కారణం చేతనైననూ రద్దు పరుచుటకు, వాయిదా వేయుటకు లేక మరలా నిర్వహించుటకు గ్రామపంచాయతీకి అధికారము కలదు.

సం/- నూర్జహాన్,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, చిప్పాడ
భీమునిపట్నం మండలం

సం/- వెంపాడ రమావతి
సర్పంచ్,
గ్రామపంచాయతీ, చిప్పాడ
భీమునిపట్నం మండలం.

'విశాఖ వందనం'పై చర్చ

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, ఎంవిపి.కాలనీ

రాష్ట్రంలో పరిపాలన వికేంద్రీకరణకు మూడు రాజధానుల ప్రతిపాదన చేసిన వైసిపి ఈ దసరా నుంచి విశాఖ కేంద్రంగా పాలనకు సిద్ధమవుతుందన్న చర్చ ఇప్పుడు నగరంలో సాగుతోంది. 'వందనం' అనే ప్రత్యేక కార్యక్రమంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వైసిపి శ్రేణులు, నాన్ పొలిటికల్ జెఎసి ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రజానీకాన్ని భాగస్వామ్యం చేసే కార్యక్రమాలను చేపట్టే దిశగా శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విశాఖలోని ప్రభుత్వ అతిథిగృహంలో ఉత్తరాంధ్ర వైసిపి ప్రాంతీయ సమన్వయకర్త వైవిసుబ్బారెడ్డి నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ సమావేశం ఇన్‌కెమెరా జరిగింది. దీంట్లో పలు నిర్ణయాలు చేసినట్లు తెలుస్తోంది. రాజధాని విశాఖకు రావడం ద్వారా ఉత్తరాంధ్ర అభివృద్ధికి అవసరమైన ప్రాతిపదిక ఏర్పడనుందన్న చర్చ సాగింది. న్యాయపరమైన చిక్కులు అధిగమించిన తర్వాత పూర్తిస్థాయిలో విశాఖకు షిఫ్టింగ్ ఉంటుందని, ప్రస్తుతం సిఎం వైఎస్ జగన్ వచ్చి కూర్చోడానికే ఏర్పాట్లు ఉన్నాయని ఈ మీటింగ్‌లో చర్చించినట్లు భోగట్టా. ఈ నేపథ్యంలో విజయదశమి నుంచి పాలనకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై కమిటీలు వేశారు. దసరాలోపు ప్రజల్లో దాగి ఉన్న 'రాజధాని' అపోహలు తొలగించే బాధ్యత నాన్ పొలిటికల్ జెఎసి తీసుకోవాలని సుబ్బారెడ్డి ఆదేశించినట్లు తెలుస్తోంది.

సాగర తీరంలో పనులు.. కార్యాలయాల తరలింపుపై ప్రచారం

ఇటీవల కాలంలో ఆర్‌కె బీచ్ నుంచి సాగర్‌నగర్ వైఎస్ఆర్ వ్యూ పాయింట్, రుషికొండ, భీమిలి వరకూ రహదారి విస్తరణ పనులను జివిఎంసి పెద్ద ఎత్తున నిర్వహిస్తోంది. బీచ్ ఒడ్డున క్లీన్-గ్రీన్‌కు ప్రాధాన్యమిస్తూ..అడ్డదిడ్డంగా ఉండే జంగిల్ క్లియరెన్స్ చేయడం, రుషికొండలో రిసార్ట్‌ల స్థానంలో నిర్మాణంలో ఉన్న భవంతులను అత్యంత స్పీడుగా చేపట్టడం కనిపిస్తోంది. రోడ్ల పనులు చకచకా సాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి శనివారం విశాఖలో పర్యటించారు. త్వరలో లైట్ మెట్రో విశాఖకు రానుందని, ఈ ఏడాది జనవరిలోపు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. జివిఎంసి, వియంఆర్‌డిఎ, జిల్లా కలెక్టరేట్ అధికారులతో ప్రత్యేక సమావేశం అయ్యారు. విశాఖ నగరం నడిబొడ్డున గల జివిఎంసి ప్రధాన కార్యాలయాన్ని రాష్ట్ర సచివాలయ పనుల నిమిత్తం వినియోగించే యోచన పై నుంచి ఉందన్నది కొంతమంది అధికారులు ధృవీకరిస్తున్నారు. జివిఎంసిని ముడసర్లోవలోగల సొంత స్థలంలోకి మార్చి ఐదు ఎకరాల్లో భవనాల నిర్మాణం పూర్తిచేస్తారని, ఈలోగా సూర్యాభాగ్‌లోగల జివిఎంసి భవంతుల్లో తాత్కాలికంగా జివిఎంసి విధుల నిర్వహణ జరిగే అవకాశముందని పలువురు గుసగుసలాడుకుంటున్నారు. వియంఆర్‌డిఎ భవనాన్ని కూడా తాత్కాలికంగా ఎపి రాజధాని కోసం వినియోగించే యోచన ఉన్నట్టు చెబుతున్నారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలపై లేఖ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రాష్ట్రంలో శాంతి భద్రతలపై ఆందోళన వ్యక్తం చేస్తూ తెలుగు శక్తి అధ్యకుడు బివి.రామ్ శనివారం ఢిల్లీలోని రాష్ట్రపతి కార్యాలయంలో లేఖ అందజేశారు. రాష్ట్రంలో సెక్షన్ 30, సెక్షన్ 144 అమలు చేస్తూ ప్రజల స్వేచ్ఛను పోలీసులు హరిస్తున్నారన్నారు. అనంతరం వైసిపి ఎంపీ రఘురామ కృష్ణంరాజు, టిడిపి ఎంపీలు గల్లా జయదేవ్, కె.రవీంద్ర కుమార్, కె.రామ్మోహన్ నాయుడు, కేశినేని నాని తదితరులను కలిశారు. బాబుతోనే నేను పోస్టర్‌ను ఇండియా గేట్ వద్ద ప్రదర్శించారు.

ఆటో డ్రైవర్ల ధర్నా

ప్రజాశక్తి - కలెక్టరేట్ : భారీగా జరిమానాలు పెంచుతూ ప్రభుత్వం విడుదల చేసిన జిఒలు 21, 31లను రద్దు చేయాలంటూ ఎపి ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐటియుసి) విశాఖపట్నం అధ్యక్షుడు జి.వామనమూర్తి డిమాండ్ చేశారు. శనివారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద సంఘం ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

CHANGE OF NAME

I, undersigned PUTREVY NARSING MURTHY (Old Name), S/o. Putrevy Ramesh Kumar, R/o. D.No. 38-39-25, Bapuji Nagar, 104 Area, Industrial Estate, Visakhapatnam-530009, changing my name from PUTREVY NARSING MURTHY (Old Name) to PUTREVY NARSINGH MURTHY (New Name) shall hence forth I am being called as **PUTREVY NARSINGH MURTHY** (New Name) for all purposes.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM O.S.166/2012

Between:
Allu Suryarao @ Ravi .....Plaintiff
And:
Allu Kesavarao (died) and others....Defendants

NOTICE

Defendants 6 & 7:
D6: Smt.Allu Sueetha, W/o.late Prasada Rao, aged 32 years, House wife, resident of Varada Village, K.Kotapadu Mandal, Visakhapatnam District.
D7: Allu Adeep Kumar, S/o. late Prasada Rao, aged 8 years, Hindu, (being minor rep.by his mother and natural guardian Allu Suneetha, W/o. late Prasada Rao, Varada Village, K.Kotapadu Mandal, Visakhapatnam District).

Please take notice the above plaintiff filed the above suit for declaration and permanent injunction against you and other defendants as you are LRs of the deceased 3rd defendant Allu Prasada Rao and the suit is posted to 09.10.2023 for your appearance before the above Honourable court at 10:30 AM either personally or through an Advocate duly authorized by you. If you fails to appear before the above court on **09.10.2023 at 10:30 A.M.** the matter will be decided in your absence as per the records available on record.

K.B.PARAMESWARA RAO
Advocate for Plaintiff
Vizianagaram
Cell: 9440738336

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT : BHEEMUNIPATNAM
E.P.No. 25/2021 in Dispute No. 237 / 2013

Between:
M/s. Margadarsi Chit Fund (P) Ltd., Rep. by its Branch Manager, Dabagardens, Visakhapatnam . . . Decree Holder
And:
Y.Eswara Rao and others . . . Judgement Debtors

PROCLAMATION OF SALE

Notice is hereby given that by on order of the court named above, the property of 6th Judgment debtor by name Utti Venkata Durga Bhavani,D/o. Sri. Chiranjeevi Rao, in the schedule hereunder has been ordered to be sold by public auction in satisfaction of the claim of the decree holder mentioned in the above execution petition for a sum or Rs.25,73,675/- (excluding publication charges and battas) up to date of sale in the aforesaid dispute against the 6th judgment debtor mentioned above.

Public are hereby informed that the sale will be held between **10-30 AM to 5 PM on 11-10-2023** at public court i.e., Honourable Principal Junior Civil Judge, Bheemunipatnam.

At the sale the public are generally intend to bid either personally or by duly authorized agent subject to terms and conditions to sale which may be had from the counsel for the Decree Holder whose address particulars are furnished herewith.

SCHEDULE PROPERTY

All that site measuring an extent of 27 square yards being an undivided and unspecified share out of total extent of 867 square yards together with residential flat no. 204, with a plinth area of 980 sft (including common areas and balconies) in the first floor of "Sai Simhadri Enclave" in plot nos. 32, 33 and 34 approved by VUDA Vide L.P.No. 11/86 of RC No. P-11 situated at Saramasakthi Nagar, Covered by S.No. 81/2 to 5, 8 to 14 & 87/1 and 2 of Chinamushidivada Village, within limits of Greater Visakhapatnam Municipal Corporation are and registration vide Doc No. 2133/2009 dated 14-09-2009 of Sub-Registrar of Pendurthy, Visakha patnam and bounded as follows:

Total Apartment Building Boundaries
East : Plot No.s 27, 28 and 29
West : 40 feet road
South : Plot No. 31
North : Plot No. 35
Boundaries of Residential Flat No. 204
East : Common corridor after that Flat No. 203
South : Lift and Flat No. 206
West : Open Space
North : Flat No. 202
Measurement of Flat No. 204
Extent built about 980 Sft inculding common areas and balconies
Property worth : Rs. 24,50,000/-
Decree Holder Value: Rs.13,00,000/-
Ameen Value : Rs. 22,00,000/-
Value of 6th Judgment Debtor did not furnish the same.

PPS ASSOCIATES
Y.SUJATHA, P.MURALI GOPAL
J.V.PREMA SAI Advocates
D.No. 49-19-20, Lalithanagar, Visakhapatnam-16. **Cell: 9701862649, 9848320248 9848695558**

IN THE COURT OF HON'BLE PRINCIPAL DISTRICT JUDGE RAJAMAHENDRAVARAM O.S.54/2021

Between:
Mrs. Rapaka Papa & others ...Plaintiffs
And:
A.Ramakrishnarao & others ...Defendants

SUMMONS

To,
D-4: Mrs. Alapati Kavitha @ Jayanthi Kavitha, D/o. Late Alapati Ramakrishna Rao, W/o. Jayanthi Koushik, Aged about 48 yrs. Occ: unknown, R/o. 49-54-1/8, Green Park Area, Visakhapatnam-530002
D-5: Mr. Alapati Kiran, S/o. Late Alapati Ramakrishna Rao Aged about 40 yrs. Occ: unknown, R/o. 49-54-1/8, Green Park Area, Visakhapatnam-530002
D-6: Ms. Alapati Saritha, D/o. Late Alapati Ramakrishna Rao Aged about 48 yrs, Occ: unknown, R/o. 49-54-1/8, Green Park Area, Visakhapatnam-530002

Whereas the Plaintiffs has instituted as suit against you and the summons sent by the Hon'ble Court were retuned, hence you are hereby summoned to appear in this court in person or by a pleader on the **20th day of October, 2023 at 10:30 A.M.** Please take notice that in default of your appearance the suit will be heard and determined in your absence.

(By the Order of the Hon'ble Court)
SRIKANTH G,
Advocate, Bridge County, Rajamahendravaram.
Rajamahendravaram. Cell : 9100330796
Dt. 23-09-2023

IN THE HON'BLE COURT OF THE ADDL. SENIOR CIVIL JUDGE AT: ANAKAPALLI E.P.6/2023 in O.S.209/2014

Between:
Smt. Dandu Anitha, Rep. by GPA Sri Guddati Srinivasa Subrahmanya Ravi Kumar ...D.Hr/Plaintiff
And:
1) Bondi Masenu (Alias Nabbarodu) (died)
2) Bondi Masenamma & 2 others ...J.Drs/Defendants

NOTICE

To,
JDR-2: Bondi Masenamma, W/o. Late Masenu (Alias Nabbarodu), Hindu, aged 57 years, R/at. Dibbapalem Village, Mutylammapalem Panchayat, Cheepurupalli East, Paravada Mandal, Visakhapatnam District.

Take notice that the above named D.Hr has filed E.P for execution of a decree passed in O.S.209/2014 for declaration of title and for recovery of possession of the plaint schedule "B" property from the defendants 1 & 2. The E.P filed for the execution of the decree and the matter stands posted to **09-10-2023** for your appearance either in person or through a pleader on the above said date at **10:30 A.M.** to answer all material questions failing which the matter will be heard and determined in your absence the matter will proceed further.

(By Order of the Hon'ble Court)
B. TRINADHA RAO, E. SRINIVASA RAO & R. Rama Rao
Advocates, Visakhapatnam-20

IN THE HON'BLE COURT OF THE FAMILY JUDGE CUM V ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM F.C.O.P. 2488/2022

Between:
Goli Vidya Sagar ...Petitioner
And:
Goli Esther Rani ... Respondent

NOTICE

To,
The Respondent:
Goli Esther Rani, W/o. G.Vidya Sagar, Christian, aged 56 years, R/at High School Road, Gajuwaka, Near Pantulugari Meda, Visakhapatnam.

Please take notice that the above F.C.O.P.2488/2022 filed by the petitioner against the respondent and the matter stands posted to **16-10-2023** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **16-10-2023 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
GUNTU DHANA RAJU
Advocate,
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE VISAKHAPATNAM E.P.37/2023 in O.S.237/2016

Between:
Galla Venkata Ramana ...D.Hr/Plaintiff
And:
Gandham Prasanna Murthy .... J.Dr/Defendant

Notice under Order-21 Rule-34 of CPC

To,
J.Dr: Gandham Prasanna Murthy, S/o late Ranganadha Rao, R/at D.No.21-27-9, Ganneru Street, Town Kotha Road, Visakhapatnam.

Please take notice that the above EP filed by the D.Hr under Order XXI Rule 34 of C.P.C for execution of sale deed in favour of D.Hr as per the decree in the above suit dated 31-10-2019 in respect of the schedule property belongs to you therein. The Hon'ble Court was pleased to order notice to you under Order 21 rule 34 of CPC through this publication. Hence, you are hereby required to appear in the above Court in person or through a pleader duly instructed on **16-10-2023 at 10:30 A.M.** If you fail to appear before the Hon'ble Court on that day, the matter will be heard in your absence and necessary orders will be passed.

(By Order of the Hon'ble Court)
M.V.S. NARAYANA,
Advocate,
Visakhapatnam.

దోపిడీ కేసులో ఇద్దరికి జైలు

ప్రజాశక్తి -మధురవాడ : దోపిడీకి పాల్పడిన ఇద్దరికి కోర్టు రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.10 వేలు జరిమానా విధించినట్లు నేర విభాగం ఎస్ఐ రంభ శ్రీనివాసరావు తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం... మధురవాడకు చెందిన పి.వెంకటమహేష్ 2020 సెప్టెంబర్‌లో నగరంలోని కురుపాం మార్కెట్ నుంచి ఆటోలో ఇంటికి బయలుదేరారు. మార్గ మధ్యలో ఆటో డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తి అతను వద్ద ఉన్న నగదును దోచుకున్నారు. అప్పట్లో కేసు నమోదు చేశారు. దీనిపై విచారించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో పైవిధంగా శిక్ష విధించినట్లు తెలిపారు.

నేడు గంభీరంలో రాధాష్టమి

ప్రజాశక్తి-ఆనందపురం : హరేకృష్ణ మూవ్‌మెంట్ విశాఖపట్నం ఆధ్వర్యాన ఆదివారం రాధాకృష్ణ ఉత్సవాలను గంభీరంలోని శ్రీ కృష్ణ మందిర నిర్మాణ ప్రదేశంలో ఆదివారం నిర్వహిస్తున్నట్లు హరేకృష్ణ మూవ్‌మెంట్ ప్రెసిడెంట్ భక్తదాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

వైసిపి నూతన కార్యాలయం సందర్శన

ప్రజాశక్తి -మధురవాడ : ఎండాడలోని వైసిపి జిల్లా కార్యాలయాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర, జడ్‌పిటిసిల బృందం శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డిని కలిసి అభినందనలు తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులను సత్కరించారు.

పరిశ్రమలలో సిఎఫ్‌డి పాత్రపై సదస్సు

ప్రజాశక్తి-మధురవాడ : పరిశ్రమలలో ముఖ్యంగా ఆటో మొబైల్ పరిశ్రమల రంగంలో కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ (సిఎఫ్‌డి) పాత్రపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యాన శనివారం ప్రత్యేక సదస్సు నిర్వహించారు. చెన్నైకు చెందిన వాలియో సంస్థ సీనియర్ సిఎఫ్‌డి ఇంజినీర్, గీతం పూర్వవిద్యార్థి పి.భాస్కరరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. వాహన ఎయిరో డైనమిక్స్, ఆటోమోటివ్ ఎలక్ట్రానిక్స్, బ్యాటరీ థర్మల్‌మేనేజ్‌మెంట్ తదితర విభాగాలలో సిఎఫ్‌డి ప్రయోజనాలను వివరించారు. మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు సిఎఫ్‌డి వంటి సాఫ్ట్‌వేర్‌లపై పట్టు సాధించాలని, తద్వారా మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన సూచించారు. మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ వి.శ్రీనివాస్ అధ్యక్ష వహించారు. కార్యక్రమ కో-ఆర్డినేటర్ డి.నాగరాజు, అబ్దుల్‌రజాక్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాలు

ప్రజాశక్తి-సీతమ్మధార : ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు పర్యవేక్షణలో విశాఖపట్నంలో 6 రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవాని గార్డెన్స్‌లోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో 14 యూనిట్లు, వరుణ్ మోటార్స్ ఆధ్వర్యాన ఎన్‌టిఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్ సహకారంతో 50 యూనిట్లు, బిజెపి యూత్ కార్యాలయంలో గవర్నమెంట్ విక్టోరియా హాస్పిటల్ బ్లడ్ సెంటర్ సహకారంతో 20 యూనిట్లు, ఆంధ్ర మెడికల్ కాలేజీ విద్యార్థులు కెజిహెచ్ బ్లడ్ సెంటర్ ద్వారా 50 యూనిట్లు, వన్ టౌన్ ప్రాంతంలో విశాఖ బ్లడ్ సెంటర్ ద్వారా 13 యూనిట్లు, హుకుంపేటలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ ద్వారా 35 యూనిట్లు రక్తం సేకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అవయవదానం కోసం 9 మంది నమోదు చేసుకుని ధ్రువపత్రాలు పొందినట్లు పేర్కొన్నారు.

జిపిఎస్ రద్దు చేయాలని ఫ్యాప్టో ధర్నా

ప్రజాశక్తి -యంత్రాంగం

భీమునిపట్నం : ఉపాధ్యాయులకు తీవ్రంగా నష్టం కలిగించే జిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యాన స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం ఆర్డీవో ఎస్.భాస్కరరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్, ఎంటిఎఫ్, యుటిఎఫ్ తదితర ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు సన్యాసిరావు, చంద్రశేఖరరావు, ఎల్ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భీమిలి ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

నర్సీపట్నంటౌన్: జిపిఎస్ విధానాన్ని నిరసిస్తూ స్థానిక ఆర్డిఓ కార్యాలయం ముందు ఫ్యాప్టో, ఏపీసిపిఎస్ ఈఏ ఆధ్వర్యంలో నిరసన ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. సీబీఎం కాంపౌండ్ నుంచి అబీద్ కూడలి మీదుగా శ్రీకన్య కూడలి వరకు ర్యాలీ సాగింది. జీపీఎస్ మాకొద్దు', 'మాట తప్పవద్దు.. మడమ తిప్పవద్దు' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు మాట్లాడుతూ, పాత పింఛన్ విధానం పునరుద్ధరిస్తామని పాదయాత్రలో జగన్ మాట ఇచ్చి మరిచారన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు డి.నూకరాజు, అప్పారావు జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్ , రాష్ట్ర కౌన్సిలర్ ఆర్ దొర పాల్గొన్నారు.

'రవీంద్రభారతి'లో అంతరిక్ష పరిశోధన వారోత్సవాలు

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం, వెల్లంకి రవీంద్రభారతి పాఠశాలలో అంతరిక్ష పరిశోధన వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఒక్కోరోజు ఒక్కో ఇతివృత్తంతో నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన స్పేస్ నమూనా, కృత్రిమ ఉపగ్రహాలు, ఉపగ్రహ ప్రయాణ నమూనా వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇలాంటి వారోత్సవాలు విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసి వారి ఉజ్వల భవిష్యత్తుకు ఖచ్చితమైన చిరునామాగా నిలుస్తాయని పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనలో మన దేశం పాత్ర, మన శాస్త్రవేత్తలు చేసిన కృషిని కొనియాడారు. వారోత్సవాల్లో చివరి రోజు కార్యక్రమంలో భాగంగా గత సంవత్సరం నాసా నిర్వహించిన నాసా అమ్స్ స్పేస్ కాంటెస్ట్‌లో విజేతలుగా నిలిచి లాస్ ఏంజెల్స్‌లో జరిగిన కాన్ఫరెన్స్‌కు ఇండియా తరుపున హాజరైన తమ విద్యార్థులను ఉత్తరాంధ్ర రవీంద్ర భారతి పాఠశాలల జోనల్ ఇన్చార్జ్ ఎన్.వెంకటేష్ సత్కరించారు. పరిశోధనల పట్ల క్రిటికల్ థింకింగ్, ఇన్నోవేషన్ పలు అంశాల మీద అవగాహనతో పాటు నాసా, ఇస్రో నిర్వహించిన పలు పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలిచిన తమ విద్యార్థులు పట్ల పాఠశాల ప్రిన్సిపల్ ఉమా మహేష్, పాఠశాలల చైర్మన్ ఎంఎస్.మణి, హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సేవా దృక్పథం అలవర్చుకోవాలి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మంజుల

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ మంజుల

ప్రజాశక్తి -భీమునిపట్నం : ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని స్థానిక ఎస్‌విఎల్‌ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.మంజుల విద్యార్థులకు సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపల్ డాక్టర్ మంజుల మాట్లాడుతూ, చదువుతో పాటు సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒ ఎస్.శ్రీను, అధ్యాపకులు డాక్టర్ సహదేవుడు, సిబ్బంది పాల్గొన్నారు.

వైవి.సుబ్బారెడ్డిని కలిసిన ప్రముఖులు

ప్రజాశక్తి -యంత్రాంగం

గాజువాక : గాజువాక నియోజకవర్గంలో నూతనంగా నియమితులైన మండల అధ్యక్షులు శనవారం సర్క్యూట్ హౌస్‌లో వైవి.సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వీరిని వైవి సుబ్బారెడ్డి అభినందించారు. ఇదే ఉత్సాహంతో పార్టీని బలోపేతంచేస్తూ, నాయకులందరినీ సమన్వయం చేస్తూ ముందుకు వెళ్లాలని చెప్పారు. పార్టీ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి గాజువాక ఇన్‌ఛార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి, మండల అధ్యక్షులు ధర్మల శ్రీనివాసరావు, రాజన వెంకటరావు, బొడ్డ గోవింద్, మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

వైవి.సుబ్బారెడ్డిని సన్మానిస్తున్న వైసిపి మండల అధ్యక్షులు

ఎంవిపి కాలనీ : నూతనంగా ఎన్నికైన జివిఎంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సర్క్యూట్ హౌస్‌లో వైసిపి రీజనల్ ఇన్‌ఛార్జి వైవి.సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గొంప చంద్రమౌళి నూతన కార్యవర్గ సభ్యులను సుబ్బారెడ్డికి పరిచయం చేశారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను జివిఎంసి సాధారణ పద్దు నుంచి తక్షణమే చెల్లింపులు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రొంగళి జగన్నాథం, అధ్యక్షులు గొంప చంద్రమౌళి, కన్వీనర్ రాజన వెంకటరావు, కార్యదర్శి రంధి సాధురావు, ఉపాధ్యక్షులు పియస్ ప్రసాద్, పిఎ.రాజు, బి.రామానాయుడు, ఎమ్.సంజీవరెడ్డి, జి.దేముడు, సలహాదారులు పైలా కృష్ణారావు, సిహెచ్ ప్రసాద్, జి.వీరభద్రరావు, జాయింట్ సెక్రటరీ ఎంవి.సత్యనారాయణ, మెంబర్లు అశ్వనీకుమార్, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె.రాజు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పెనుగులాటలో బటన్ నైఫ్ తగిలి యువకుడు మృతి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

ఐదుగురు యువకుల మధ్య జరిగిన పెనుగులాటలో బటన్ నైఫ్ తగిలి ఓ యువకుడు మృతిచెందిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. విశాఖలోని పాత నగరం ఎవిఎన్ కాలేజీ సమీపంలో ఆసిపాప వీధిలో జరిగిన ఈ ఘటన వివరాలను వన్ టౌన్ పోలీసులు శనివారం మీడియాకు వెల్లడించారు. మైలపల్లి చిన్నా అలియాస్ విక్కీ, కొమర సింహాద్రి, కూడా పవన్ కుమార్, రాగతి ధనుష్, ఎమ్‌డి హుస్సేన్ గురువారం తెల్లవారుజామున గొడవపడ్డారు. ఆ సమయంలో తొలుత ఎమ్‌డి హుస్సేన్‌కు బటన్ నైఫ్ తగిలి గాయమైంది. ఆ కత్తిని లాక్కొనే సమయంలో వారి మధ్య పెనుగులాట చోటుచేసుకుంది. ఈ క్రమంలోనే 38వ వార్డు భజన కోవెల వీధికి చెందిన మైలపల్లి చిన్నా అలియాస్ విక్కీ (17)కి ఆ బటన్ నైఫ్ గొంతు వద్ద గుచ్చుకుంది. దీంతో అతడు అక్కడికక్కడే చనిపోయాడు. మిగతా వారు విక్కీ మృతదేహాన్ని గోనె సంచిలో కుక్కి ఆటో డ్రైవర్‌ను పిలిచి వినాయక మండపం వద్ద చెత్తాచెదారం ఉందని, దానిని తీసుకువెళ్లి సముద్రంలో పారవేయాలని కోరారు. ఆటో డ్రైవర్ పెద్ద గోనె సంచెను ఆటోలో తీసుకెళ్లి ఫిషింగ్ హార్బర్ 11వ నెంబర్ జెట్టీ వద్ద విసిరేసి ఇంటికి వచ్చాడు. ఆటోలో రక్తం మరకలు చూసి తనతో బేరం ఆడిన నలుగురు యువకులను ప్రశ్నించాడు. వారు జరిగినదంతా చెప్పారు. దీంతో ఆటో డ్రైవర్ వన్‌టౌన్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. ఆ నలుగురు పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయారు. గోనె సంచిలో కట్టి ఉన్న విక్కీ మృతదేహం శనివారం సముద్రం నుంచి ఒడ్డుకు కొట్టుకు వచ్చింది. పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

బాలిక అదృశ్యం

ప్రజాశక్తి -మధురవాడ : పోతిన మల్లయ్యపాలెం పరిధిలో బాలిక అదృశ్యమైనట్లు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సిఐ వై.రామకృష్ణ కథనం ప్రకారం... మారికవలస రాజీవ్‌గృహకల్పకు చెందిన బి.నాగలక్ష్మి స్థానికంగా ప్రైవేట్ పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది. ఈ నెల 21వ తేదీన పాఠశాలకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. బంధువుల ఇళ్లలో కుటుంబీకులు ఆరా తీశారు. ఆచూకీ లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. తండ్రి శ్రీను ఫిర్యాదు మేరకు హెచ్‌సి శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

75 మందికి కంటి పరీక్షలు

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం బోని గ్రామం శివాలయంలో డాక్టర్ వైఎస్ఆర్ కంటి వెలుగు అవ్వ తాత పథకంలో భాగంగా 75 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ, వృద్ధాప్యంలో సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్య పరీక్షలు చేయనవసరం లేకుండా గ్రామాల్లోనే కంటి పరీక్షలు అందిస్తున్నారని తెలిపారు. శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యాన నిర్వహించిన ఈ కార్యక్రమంలో 75 మంది పరీక్షలు నిర్వహించగా 33 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వీరికి శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రిలో ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోని అప్పలకొండ సన్యాసినాయుడు, శంకర్ ఫౌండేషన్ సిబ్బంది గంగాధర్, గీతసాయి, పైడిరాజు, ప్రసాద్, పాల్గొన్నారు.

'సనాతన భావజాలానికి పురిపండా వ్యతిరేకం'

ప్రజాశక్తి-సీతమ్మధార : సనాతన భావజాలం పట్ల దశాబ్ది కాలం క్రితమే పురిపండా అప్పలస్వామి వ్యతిరేకించారని, ఆ భావజాలాన్ని తన సాహిత్యం ద్వారా నిరసించారని అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ తెలిపారు. పౌర గ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం విశాఖ జిల్లా శాఖ మహాసభలు శనివారం జరిగాయి. అరసం జిల్లా కార్యదర్శి ఉప్పల అప్పలరాజు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం శ్రీశ్రీ కవితలను భరణికాన రామారావు, పురిపండ కవితా సంకలనాన్ని యుపిఎస్‌సి మాజీ మాజీ చైర్మన్ ఆచార్య కెఎస్.చలం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, తెలుగు సాహిత్యాన్ని ఇతర ప్రాంతాలకు పరిచయం చేసింది పురిపండా అప్పలస్వామి అన్నారు. వాడుక భాష ప్రాచుర్యం పొందడానికి ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. తన మనసులో భావాలను నిస్సంకోచంగా వ్యక్తపరిచేవారని పేర్కొన్నారు.

ఆచార్య కెఎస్.చలం మాట్లాడుతూ, బహుభాషా కోవిదుడు పురిపండా అప్పలస్వామి భారతం, రామాయణాలను వాడుక భాషలో అందించారన్నారు. పురిపండా సాహిత్యం శ్రీశ్రీకి స్ఫూర్తిగా నిలిచిందని తెలిపారు.

గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న వీరమణికాంత్

ఉపయుక్తంగా గ్రంథాలయం

ప్రజాశక్తి-సీతమ్మధార : గ్రంథాలయం విద్యార్థులకు, పోటీ పరీక్షార్థులకు ఉపయుక్తంగా ఉంటుందని రీజనల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్-2 కె.వీరమణికాంత్ తెలిపారు. విశాఖ పౌర గ్రంథాలయాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ గ్రంథాలయంలో సదుపాయాలు చాలా ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. ప్రకృతిలో నేర్చుకునే అనుభవాన్ని అందించడానికి తాను సహకరించాలనుకుంటున్నానని వివరించారు. పాఠకుల కోసం కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రంథాలయ సిబ్బందిని అభినందించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ, ఏ విధంగా పరీక్షలు రాయాలి, ఏ విధంగా చదవాలి, సమయపాలన, ఆరోగ్యంపై వివరించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి డిఎస్.వర్మ, సెంటర్ ఫర్ పాలసీ స్టడీస్ డైరెక్టర్ ప్రసన్నకుమార్, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్‌తో వ్యక్తిత్వ వికాసం

ప్రజాశక్తి -ములగాడ : జాతీయ సేవా పథకంలో చేరడం ద్వారా వ్యక్తిత్వం వికసిస్తుందని, నాయకత్వం సిద్ధిస్తుందని సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా పేర్కొన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల ఆడిటోరియంలో జాతీయ సేవా పథకం దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. సంఘ సంస్కరణకు, అభివృద్ధికి, సామాజిక మార్పునకు, శాంతి సౌభాగ్యాలకు జాతీయ సేవా పథకం దోహదపడుతుందని తెలిపారు. జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద యువజన ఉద్యమం జాతీయ సేవా పథకం అని పేర్కొన్నారు. జాతీయ సేవా పథకంలోని రెగ్యులర్ కార్యక్రమాలపై వై.అనసూయాదేవి, ప్రత్యేక సేవా శిబిరాలపై వి.అంజలీదేవి, జాతీయ అవకాశాలపై నదియా, యోగా, స్వచ్ఛభారత్‌పై సంధ్యారాణి ప్రసంగించారు. అనంతరం జాతీయ సేవా పథకం కార్యక్రమాలపై క్విజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వివిధ పోటీలలో విజేతలకు సుపీరియర్ సిస్టర్ ఎల్సి, జూనియర్ కళాశాల యాజమాన్య ప్రతినిధి సిస్టర్ జయశీల, కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు ప్రదర్శించిన సాంస్కృతిక అంశాలు ఆహుతులను అలరించాయి.

వైఎస్ఆర్ బీమా అందజేత

ప్రజాశక్తి -ములగాడ : జివిఎంసి 40వ వార్డు పరిధి ఎకెసి.కాలనీలో ఉంటున్న బొండ వెంకట చిన్నారావు (నానాజీ) (38) శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందడంతో అతని భార్య చిన్నమ్మలుకు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యాన వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు శనివారం వైఎస్ఆర్ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేలు అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ, మిగిలిన రూ.90 వేలును నామినీ బ్యాంకు ఖాతాలో జమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు వైసిపి అధ్యక్షులు వరపల మహేష్, శరగడం హరి, పెంట్ల కేశవరావు, దేబర్కి కృష్ణ పాల్గొన్నారు.

బీమా సాయం అందిస్తున్న కార్పొరేటర్ నాగేశ్వరరావు

కులం పేరుతో దూషించిన.. 'డాల్ఫిన్' సూపర్‌వైజర్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : డాల్ఫిన్ హోటల్‌లో పనిచేస్తున్న దళిత కార్మికుడు డి.సత్యాన్ని కులం పేరుతో దూషించిన సూపర్‌వైజర్‌ను తక్షణం శిక్షించాలని కుల వివక్ష పోరాట సమితి (కెవిపిఎస్) గౌరవాధ్యక్షులు వై.రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎల్ఐసి సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్ ఆధ్వర్యాన శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డి.సత్యాన్ని కులం పేరుతో తిట్టిన సూపర్‌వైజర్‌కు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినందుకు హోటల్ యాజమాన్యం ముగ్గురు దళిత కార్మికులను ఉద్యోగం నుంచి తొలగించిందన్నారు. సూపర్‌వైజర్ కులం పేరుతో తిట్టినట్లు పోలీసుల దర్యాప్తులో రుజువైనప్పటికీ యాజమాన్యం సూపర్‌వైజర్‌ను శిక్షించకుండా బాధితులను బెదిరించి ఉద్యోగానికి రాజీనామా చేయించిందని విమర్శించారు. సంవత్సర కాలంగా ఈ వ్యవహారం లేబర్ కోర్టులో విచారణ సాగుతుందన్నారు. అక్రమంగా తొలగించిన కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించాలని, సూపర్‌వైజర్‌ను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జగదాంబ జోన్ కార్యదర్శి ఎం.సుబ్బారావు, ఎం.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న కెవిపిఎస్ నాయకులు, దళితులు

విశాఖ చేరుకున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి స్వాగతం పలుకుతున్న న్యాయవాదులు, న్యాయమూర్తులు

ప్రజాశక్తి-విశాఖ లీగల్ : హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ రెండు రోజుల పర్యటన నిమిత్తం శనివారం సాయంత్రం విశాఖ చేరుకున్నారు. న్యాయమూర్తికి విశాఖ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్, విశాఖ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు చింతపల్లి రాంబాబు, ప్రధాన కార్యదర్శి పైలా శ్రీనివాసు, ఉపాధ్యక్షులు బిఎస్ లత, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు బైపా అరుణ్‌కుమార్ తదితరులు స్వాగతం పలికారు. విశాఖ విమానాశ్రయం నుంచి పోర్టు వసతి గృహానికి ధీరజ్‌సింగ్ ఠాకూర్ చేరుకున్నారు. న్యాయమూర్తి ఆదివారం ఉదయం 10:30 గంటలకు విశాఖలో నూతనంగా నిర్మించిన పది న్యాయస్థానాల సముదాయాన్ని ప్రారంభిస్తారు. న్యాయమూర్తితో పాటు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ యు.దుర్గాప్రసాద్, జస్టిస్ డివిఎస్ సోమయాజులు, జస్టిస్ చీమలపాటి రవి, జస్టిస్ చీకటి మానవేంద్రరాయ్, ప్రభుత్వ కార్యదర్శి జవహర్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు.

'ఉత్తరం'లో గ్రీవెన్స్

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు వైసిపి సమన్వయకర్త కెకె.రాజు శనివారం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పలువురు వినతిపత్రాలను కెకె.రాజుకు అందించారు. వినతిపత్రాలను పరిశీలించిన కెకె.రాజు అధికారులతో మాట్లాడి కొన్నింటిని వెంటనే పరిష్కరించారు. మరికొన్నింటికి సంబంధించి అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై ఇంజినీరింగ్ అధికారులతో రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె.రాజు శనివారం సమీక్షించారు. రహదారి విస్తరణ, కొండవాలులో రిటైనింగ్ వాల్స్, మెట్లు, డ్రెయిన్లు, యూజీడీ, వాటర్ వర్క్స్ పనులపై చర్చించారు. నాణ్యతలో లోపం లేకుండా, వేగంగా పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జోనల్ కమిషనర్లు ఆర్జివి.కృష్ణ, విజయలక్ష్మి, ఎస్ఇ వేణుగోపాల్, ఇఇ శ్రీనివాస్, డిఇ భరణి, ఎఇ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగాన్ని ప్రయివేటీకరిస్తూ మోడీ మోసం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రయివేటీకరిస్తూ ప్రధాని మోడీ దేశ ప్రజలను మోసగిస్తున్నారని ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగవిల్లి నాగభూషణం ఆరోపించారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్మిక ప్రజాసంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన దీక్షలు శనివారం నాటికి 903వ రోజుకు చేరాయి. దీక్షల్లో ఐఎన్‌టియుసి నాయకులు కూర్చున్నారు. ఈ సందర్భంగా భోగవిల్లి నాగభూషణం మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ మోసాన్ని దేశ ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో మోడీకి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. దీక్షల్లో ఐఎన్‌టియుసి జిల్లా కార్యదర్శి వై.నరసింగరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి -యంత్రాంగం

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో పలువురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.

భీమునిపట్నం : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజక వర్గ స్థాయి క్రీడా పోటీల్లో వివిధ క్రీడల్లో సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఖోఖో, వాలీబాల్, త్రో బాల్, బాల్ బ్యాడ్మింటన్, హై జంప్ పోటీల్లో 14, 17 ఏళ్ల బాలికల విభాగంలో సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థినులు ఒ.ప్రవల్లిక, వై.వర్షిణి, జి.చిత్రభాను, భవానీ, నాగ ప్రసన్న, కె పావని, బి భవానీ, బి మీనాక్షి, బి లలిత, వై గీతిక, డి.ప్రసన్న, సిహెచ్.తేజశ్రీ, కె త్రిపుర ఎంపికయ్యారు. వీరంతా జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనున్నారని, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీను తెలిపారు.

ఆనందపురం : నియోజకవర్గస్థాయి ఆటల పోటీలలో శొంఠ్యాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్ 17 ఖోఖో బాలికల విభాగంలో ఎన్.సౌమ్య, ఎల్.హరిణి, బాలుర విభాగంలో జి. మోహన్‌కుమార్, ఆర్.అభిషేక్, ఖోఖో అండర్ 14 బాలికల విభాగంలో కె.సౌమ్య, వై.స్పందన, కె.ఉదయశ్రీ, ఎన్.దివ్యశ్రీ, జి.స్నేహ, బాలుర నుంచి ఎల్.హర్షవర్ధన్, వి.అనిల్‌కుమార్, ఎ.చంద్ర కౌశిక్, కబడ్డీ బాలికల విభాగంలో కె. సౌమ్య, బాలుర నుంచి కె.గణేష్, త్రోబాల్‌లో కె.గణేష్, బాలికల 100, 400 మీటర్ల పరుగులో కె.ఉదయశ్రీ 200 మీటర్లలో బి. గీతాంజలి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. వీరిని గ్రామ సర్పంచ్ లెంక రాంబాబు, స్పై స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ విశాఖపట్నం జిల్లా ఉపాధ్యక్షులు బొద్దపు బంగార్రాజు అభినందించారు.

యలమంచిలి : యలమంచిలి మండలంలోని

జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన శొంఠ్యాం పాఠశాల విద్యార్థులు

కె.పురుషోత్తపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. త్రోబాల్‌లో సంతోష్‌కుమార్, బేబీ, చంద్రిక, సింధు, ప్రియ, టెన్నికాయిట్‌లో సింధు, ప్రియ, భార్గవరావు, కబడ్డీలో చిన్నబాబు టీమ్, అథ్లెటిక్స్ 100మీటర్లు, 200మీటర్లు, 1500మీటర్లు, 3000 మీటర్లలో వరుసగా హైమావతి, సంతోష్‌కుమార్, కన్యాకుమారి, పుష్పకుమారి, చంద్రిక, జి.చిన్నబాబు, ఎస్.లతాదేవి, ఉషోదయ నరేంద్ర, ఎన్.హైమవతి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం. డి.శోభారాణి తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయుడు జె.సూర్యప్రకాష్‌రావును ఉపాధ్యాయులు మల్లిపాటి సత్యనారాయణ, జి.సర్వేశ్వరరావు, సిహెచ్.నాగరత్నం, బి.అనురాధ, నళినీ అభినందించారు.

దేవరాపల్లి : ఈనెల 22న చీడికాడ మండలంలో జరిగిన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలలో కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం పిబిటి.సుందరి శనివారం తెలిపారు. అండర్ 17 సీనియర్ విభాగంలో నలుగురు అండర్ 14 జూనియర్స్ విభాగంలో నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు వెల్లడించారు. ఎంపికైన విద్యార్థులను పేరెంట్స్ కమిటీ చైర్మన్ దాసరి సూర్యనారాయణ, గ్రామ సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి అభినందించారు.

కోటవురట్ల: మండలంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలలో గెలుపొందిన జిల్లా పరిషత్ బాలికలకు పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు. షటిల్, కబడీ, త్రోబాల్, రన్నింగ్ బాల్ బ్యాడ్మింటన్‌లో జిల్లా స్థాయికి ఎంపికైన 9 మంది విద్యార్థులకు ప్రధానోపా ధ్యాయులు ఏసుదాసు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఎస్.రాయవరం:స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కోటవురట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలలో రాయవరం మండలం గుడివాడ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని హెచ్ఎం ఆర్.నాగన్నదొర, వ్యాయామ ఉపాధ్యాయుడు కుందూరు రాజు తెలిపారు. అన్ని క్రీడలలో 12 మంది బాలబాలికలు నియోజకవర్గ క్రీడలకు ఎంపిక కాగా త్రోబాల్, షటిల్ బాడ్మింటన్, కబడ్డీ క్రీడలలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఇద్దరు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు.

కొత్తకోట:మండల, నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలలో ఉత్తమ ప్రతిభ చూపిన రావికమతం మండలం నుంచి ఎనిమిది మంది విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. చోడవరంలో జరిగిన ఈ పోటీలలో అండర్-14, అండర్-17 విభాగాలలో ఖోఖో పోటీలకు సుష్మిత, ఇ.యశోద, వై.అనూరాధ, కె. దివ్య, ఎం.శ్యా ఎం.శివకు మార్ ప్రతిభను చాటారని మండల స్పోర్ట్స్ కోఆర్డి నేటర్ లక్ష్మణరావు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల కమిటి చైర్మన్ కోసి రెడ్డి ప్రసాద్, హెచ్ఎం మల్లికార్జునరావు అభినందించారు.

జిపిఎస్‌ను అంగీకరించం

- యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల జాతాలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్

జాతాకు స్వాగతం పలుకుతున్న యుటిఎఫ్ అనకాపల్లి జిల్లా నాయకులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్

జిపిఎస్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ అన్నారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల జాతా శనివారం విశాఖ జిల్లా పెందుర్తి, ఎన్ఎడి జంక్షన్, కూర్మన్నపాలెంల్లోనూ, అనకాపల్లి జిల్లాలోని అనకాపల్లి, చోడవరం, మాడుగుల్లోనూ సాగింది. ఎక్కడికక్కడ సంఘం పతాకాలను నాయకులు ఆవిష్కరించారు. సంఘం ఉపాధ్యాయ సేవకు ఎలా అంకితమై పనిచేసిందో వివరించారు. పలుచోట్ల జరిగిన సభల్లో ప్రసాద్ మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దు చేస్తామన్న జగన్ అధికారంలోకి వచ్చాక ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేశారని మండిపడ్డారు. పాత పెన్షన్‌ను సాధించేవరకూ పోరాటం కొనసాగుతుందన్నారు. జిఒ 117తో పాఠశాల విద్య ఏ విధంగా చిన్నాభిన్నమవుతోందో వివరించారు. ఈ నెల 21న ఇచ్ఛాపురంలో ప్రారంభమైన జాతా 29న విజయవాడకు చేరుకుంటుందని, అక్టోబర్ 1న విజయవాడలో స్వర్ణోత్సవ వేడుకలు జరుగుతాయని తెలిపారు. వీటిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శులు కె.లక్ష్మీపతిరాజా, రెడ్డి మోహనరావు, విశాఖ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.నాగేశ్వరరావు, టిఆర్.అంబేద్కర్, నాయకులు పైడిరాజు, రొంగలి ఉమాదేవి, రామకృష్ణ, చుక్కా సత్యం, ఉప్పాడ రాము, సామా రాజులు, సత్యకళ, రాష్ట్ర కౌన్సిలర్లు ఎస్ఎస్.నాగమణి, టి.అప్పారావు, రామలక్ష్మి పాల్గొన్నారు.

పెందుర్తి : పెందుర్తికి చేరుకున్న యుటిఎఫ్ జాతాకు సిపిఎం జోన్ కార్యదర్శి రమణి, ఐద్వా నాయకులు లక్ష్మి, సిఐటియు నాయకులు శంకరరావు, అప్పలనాయుడు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు వెంకటేశ్వరరావు మాట్లాడారు.

అనకాపల్లి : యూటీఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల రాష్ట్ర జాతా మూడవ రోజు అనకాపల్లి జిల్లాలో ప్రవేశించింది. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీలక్ష్మి, జి.చిన్నాబ్బాయి ఆధ్వర్యంలో జాతాకు స్వాగతం పలికారు. స్వర్ణోత్సవ సంబరాలలో భాగంగా అనకాపల్లి సిఐటియు ఆఫీస్ వద్ద యూటీఎఫ్ జెండాను సీనియర్ నాయకులు ఎల్లయ్యబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ యూటీఎఫ్ ఉపాధ్యాయ సేవకు అంకితమైన సంఘమని తెలిపారు. పతాక గేయాలను శ్రీలక్ష్మి, జాన్సి, దేవి బందం ఆలపించారు. అనంతరం జాతా చోడవరం, మాడుగుల మీదుగా పాడేరు వైపు సాగింది. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శులు, జిల్లా ఆఫీసు బేరర్లు, రాష్ట్ర కౌన్సులర్లు, మండల నాయకులు పాల్గొన్నారు.

ఆసుపత్రి వైద్యులతో మాట్లాడుతున్న కేంద్ర బృందం

సిహెచ్‌సిలో వైద్య సేవలు సంతృప్తికరం

ప్రజాశక్తి-కె.కోటపాడు : స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వ పరిశీలన బృంద సభ్యులు డాక్టర్ వై.రమణ, డాక్టర్ టి.శ్రీనివాస్ అన్నారు. స్థానిక సిహెచ్‌సిని శనివారం జాతీయ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ నిర్వహించిన తనిఖీల బృంద సభ్యులు పలు విభాగాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. జాతీయ ఆరోగ్య పథకం ద్వారా అమలు జరుగుతున్న కార్యక్రమాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి శ్రీలక్ష్మి ద్వారా అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. రికార్డుల నిర్వహణ మరింత మెరుగ్గా ఉండాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు రెడ్డి రమ, జి వైదేహి, వై సునీల్, నందకిషోర్, ముని లక్ష్మి, టి కళ్యాణి, పి ప్రశాంత్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

ప్రజాశక్తి- కశింకోట : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పాపులేషన్ రీసర్చ్ సెంటర్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ వైవి.రమణ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందించే సేవలు గురించి తెలుసుకున్నారు. ఆసుపత్రి సిబ్బంది హాజరు, లాబ్ (ప్రయోగశాల) పరీక్షలు, మందుల నిర్వహణ రికార్డులు, రిపోర్టులు పరిశీలించారు. ఆసుపత్రిలో జరిగిన ప్రసూతి సేవలు, వివిధ పరికరాలు నిర్వహణపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో రీసర్చ్ ఫెలో టి శ్రీనివాస్, డాక్టర్ లూసికార్డీలియా, ఎన్‌హెచ్ఎం ప్రోగ్రామ్ మేనేజర్ ఎస్ఓ రామచంద్రరావు, ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ తిరుపతిరావు, పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కశింకోట : ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పక్షోత్సావాలలో భాగంగా మండలంలోని ఏనుగుతుని గ్రామంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు శనివారం నిర్వహించారు. స్ఫూర్తి హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ పర్యవేక్షకులు నిమ్మదల మోహన్ రావు ఆధ్వర్యంలో మెడికేర్ వైద్యులు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రోటరీ కంటి ఆసుపత్రి వైద్యులు ఉచిత కంటి పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి పరమేశ్వరరావు, నాగమణి, సత్యనారాయణ పాల్గొన్నారు

జగనన్న ఆరోగ్య సురక్షపై ఇంటింటి సర్వే

ప్రజాశక్తి-దేవరాపల్లి : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నట్లు దేవరాపల్లి పీహెచ్సీ వైద్యాధికారి ఎస్.లలిత తెలిపారు. కాశీపురం, నాగయ్య పేట, తెనుగుపూడి, గరిసింగి సచివాలయం పరిధిలో ఈ సర్వే నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా రోగులను గుర్తించి వారికి వివిధ రకాలైన ఆరోగ్య పరీక్షలు బీపీ షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి టోకెన్ నెంబర్లు ఇచ్చి ట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.

ఎన్‌టిపిసి సింహాద్రికి రెండు అవార్డులు

ప్రజాశక్తి - పరవాడ : ఎన్టీపీసీ సింహాద్రికి రెండు విభాగాల్లో పిఆర్‌సిఐ ఎక్సలెన్స్ అవార్డ్స్-2023, 13వ పిఆర్‌సిఐ ఎక్సలెన్స్ అవార్డ్స్-2023 రెండు విభాగాలలో పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఎన్టీపీసీ సింహాద్రికి ప్రదానం చేసింది. పిఆర్‌సిఐ సింహాద్రి ప్రాజెక్టుకి బంగారంతో 'హౌస్ జర్నల్-ప్రింట్ (ప్రాంతీయ)', 'శిశు సంరక్షణ కోసం సిఎస్ఆర్ ప్రాజెక్ట్ యొక్క ఉత్తమ వినియోగం' కోసం ఓదార్పు అవార్డును అందించింది. సెప్టెంబర్ 22న ఢిల్లీలో జరిగిన పిఆర్‌సిఐ. 17వ గ్లోబల్ కమ్యూనికేషన్ కాన్క్లేవ్'లో ఈ అవార్డును ప్రదానం చేశారు. ఎన్టీపీసీ సింహాద్రి తరపున కార్పొరేట్ కమ్యూనికేషన్ ఎగ్జిక్యూటివ్. అఖిలేష్ త్రిపాఠి అవార్డును అందుకున్నారు.

దోమల నివారణ మందు పిచికారీ

ప్రజాశక్తి-బుచ్చెయ్యపేట : మండలంలోని చింతపాక గ్రామంలో శనివారం సర్పంచ్ గోలజాన శ్రీను ఆధ్వర్యంలో దోమల నివారణ మందును పిచికారీ చేయించారు. మెయిన్ రోడ్డు, బిసి కాలనీ తదితర వీధుల్లో మందును పిచికారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని, నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న ముత్యాల వెంకటేశ్వరరావు

అన్న సమారాధనలకు ఎంవిఆర్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అనకాపల్లి

సిద్ధి వినాయక ఉత్సవాల్లో భాగంగా పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న అన్న సమారాధన కార్యక్రమాలకు ప్రముఖ వ్యాపార వేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) ఆర్థిక సాయం అందజేశారు. స్థానిక ఉడ్‌పేటలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్న సమారాధన ఎంవిఆర్ చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించారు. అలాగే ఎంవిఆర్ తనయుడు ముత్యాల సతీష్ చేతుల మీదుగా కశింకోట మండలం పరిధి తేగాడ గ్రామంలోని యూత్ బాయ్స్ ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జనం కొరకు, బుచ్చియ్యపేట మండలం తురకలపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన అన్నసంతర్పణకు బియ్యం బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంవిఆర్ మాట్లాడుతూ వినాయకుడు జన్మించిన సందర్భంగా ఈ పండుగ జరుపుకోవాలని ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్‌ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - యలమంచిలి

మండలంలోని పి.బయ్యవరం యుపి స్కూలు విద్యార్థులు 20 మందికి రూ.6000 విలువ చేసే ఎన్‌ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్‌ను వింగ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యాన శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి వై.మీనాక్షి మాట్లాడుతూ ఈ స్టడీ మెటీరియల్ చదివి పరీక్షల్లో అర్హత సాధించిన ప్రతి విద్యార్థి రూ.10 వేలు ఉపకార వేతనం పొందవచ్చని తెలిపారు. విద్యార్థులకు పరీక్షల రుసం కూడా వింగ్స్ ఫౌండేషనే ఒక్కొక్కరికీ రూ.100 చొప్పున చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు.వరలక్ష్మి, వింగ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎం.ఆనంద్, కార్యదర్శి ఎం.జయప్రకాష్, ఉపాధ్యాయులు బొడ్డేడ సత్యనారాయణ, పీలా రవీంద్ర, కె.వీరభద్రరావు, కృష్ణవేణి, ఎన్.శ్రీనుబాబు పాల్గొన్నారు.

క్రీడాకారిణికి రూ.20 వేలు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అచ్యుతాపురం

జాతీయస్థాయి ట్రైకాండో పోటీలకు ఎంపికైన బత్తిన కుసుమకు జనసేన పార్టీ నియోజకవర్గ నాయకుడు లాలం చందు రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. కుసుమ ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో పవన్ విజయ్, విజయ్ బాల గణేష్, చీపురుపల్లి తాతాజీ, ఉత్తల శ్రీను, లాలూ శివాజీ, కొండబాబు, నరేష్, రాంబాబు పాల్గొన్నారు.

ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు నాయుడు

ప్రజాశక్తి-చోడవరం

ముఠా కార్మికులకు పని భద్రత, గుర్తింపు కార్డులు, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, పెన్షన్ పథకాలతో కూడిన సమగ్ర చట్టం చేయాలని, వెల్ఫేర్ బోర్డు సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని సిఐటియు నాయకులు ఎస్‌వి.నాయుడు, జివరలక్ష్మి డిమాండ్ చేశారు. చోడవరం మండలం గాంధీ గ్రామంలో టైల్స్ షాప్‌లో పని చేస్తున్న ముఠా కార్మికులతో శనివారం వారు సమావేశం ఏర్పాటు నిర్వహించి, సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిరాణా షాపులు, సిమెంట్, ఐరన్ టైల్స్ వంటి షాపుల్లో పనిచేస్తున్న ముఠా కార్మికులకు నిర్దిష్టమైన పని గంటలు నిర్ణయించాలన్నారు. ప్రమాదానికి గురైతే వారికి ఆదుకోవడం లేదని, చనిపోయిన కార్మిక కుటుంబాలు రోడ్డును పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. హక్కులు సాధించుకోవడం కోసం సమిష్టిగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఠా కార్మికులు నూకరాజు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

25న అంగన్‌వాడీల సమస్యలపై ధర్నా

మాట్లాడుతున్న అంగన్వాడీ జిల్లా కార్యదర్శి, నాగశేషు

ప్రజాశక్తి-అనకాపలి

అంగన్‌వాడీల సమస్యలపై 25న ఐసిడిఎస్ పీడీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నాగశేషు తెలిపారు. యూనియన్ అనకాపల్లి జిల్లా కమిటీ సమావేశం స్థానిక దొడ్డి రామునాయుడు భవనంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు ఎం.దుర్గారాణి అధ్యక్షత శనివారం జరిగింది. ఈ సందర్భంగా నాగశేషు మాట్లాడుతూ గ్రామాల్లో గర్భిణులు, బాలింతలకు, చిన్న పిల్లలకు సేవలు అందిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదని, కనీస వేతనాలు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువులు ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, మెనూ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల విధి నిర్వహణకు సంబంధించి ఒకే యాప్‌ని ఉంచాలని, గ్రాడ్యుటి, పెన్షన్ అమలు చేయాలని, బకాయి టీఏ, డీఏలు, కరెంట్ బిల్లులు, సెంటర్ అద్దెలు చెల్లించాలని, పని ఒత్తిడి తగ్గించాలని కోరారు. ఈ డిమాండ్లతో జరుగు ధర్నాని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి కుమారి, కోశాధికారి వివి రమణమ్మ, కాసులమ్మ వెంకటలక్ష్మి, జయ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి : జిల్లాలోని డెంగ్యూ, మలేరియా కేసులు విజృంభిస్తున్న నేపథ్యంలో హెల్త్ ఎమర్జెన్సీని వెంటనే ప్రకటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలతో జిల్లాలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముందస్తు చర్యలు చేపట్టాలని ముందుగానే జిల్లా కలెక్టర్‌కు సిపిఎం లేఖ రాసిందని, అయినా పట్టించుకోకపోవడంతోనే నేడు మరింతగా డెంగ్యూ కేసులు పెరిగాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం సక్రమంగా అందడం లేదని, ప్రైవేటు ఆసుపత్రులు రోగులతో కిక్కిరిసి పోతున్నాయని పేర్కొన్నారు. గ్రామాల్లో దోమల నివారణకు అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. జగన్ ప్రభుత్వం పంచాయతీ నిధులకు కోత పెట్టడంతో గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ జరగడం లేదని విమర్శించారు. తక్షణమే అన్ని ప్రాంతాల్లో దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.

పాఠశాలల్లో డైట్ బృందం తనిఖీలు

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని రైవాడ, దేవరాపల్లి ప్రాథమిక పాఠశాలల్లో డైట్ బృందం ఆకస్మికంగా తనిఖీ చేసింది. పాఠశాలల్లో పిల్లల అభ్యసన స్థాయిలు అత్యంత బలహీనంగా ఉండడాన్ని, తగు రికార్డులు అందుబాటులో లేకపోవడాన్ని గమనించి మండిపడ్డారు. ఉపాధ్యాయులు తరగతి వారి పాఠ్య ప్రణాళికలు, డైరీలు నిర్వహించకుండా బోధన చేయడం, విద్యార్థుల నోట్స్‌లు వర్క్ పుస్తకాలు సిలబస్ ప్రకారం దిద్దకపోవడాన్ని గుర్తించారు. విద్యార్థులు తెలుగు, ఆంగ్లం ధారాళంగా చదవలేకపోవడం, చిన్న గణిత ప్రక్రియలు చేయకపోవడాన్ని గమనించారు. ప్రభుత్వ విద్యా పథకాలను కార్యక్రమాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. అనంతరం మండలంలోని కస్తూరిబా బాలిక విద్యాలయాన్ని సందర్శించి, అక్కడి విద్యార్థులు మెరుగైన అభ్యసనా స్థాయి కలిగి ఉండడాన్ని గమనించి ప్రశంసించారు.

కె.కోటపాడు : మండలంలోని చంద్రయ్యపేట, కె.సంతపాలెం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలను డైట్ బృందం శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసింది. ఉపాధ్యాయ పాఠ్య ప్రణాళికలు. టీచర్స్ డైరీలను పరిశీలించారు. కార్యక్రమంలో డైట్ వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి, సభ్యులు ఎస్ త్రినాపురం, హరిణి, ఎంఇఒ డివిడి ప్రసాద్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆటో మోటార్ కార్మికులపై అధిక జరిమానాలు విధించడానికి తీసుకువచ్చిన జీవో నెంబర్ 21, 31లను వెంటనే రద్దు చేసి, మూడు సంవత్సరాలుగా కార్మికుల పై పెండింగ్లో ఉన్న ఈ-చలానాలు రద్దు చేయాలని కోరుతూ శనివారం ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా కన్వీనర్ వైఎన్.భద్రం మాట్లాడుతూ ప్రభుత్వం వాహన మిత్ర పేరుతో కొంతమందికి మాత్రమే పదివేల రూపాయలు ఇచ్చి మరొక పక్క దానికి ఐదింతలు ఆర్టిఏ అధికారులు, పోలీస్ అధికారులు ఈ చలాన్ పేరుతో జరిమానాలు విధించి ఆటో కార్మికుల పొట్ట కొడుతున్నారని విమర్శించారు. డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగి కార్మికులు బతుకు దుర్భరంగా మారాయని, మరోవైపు ఫైనాన్సర్లు, ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల వేధింపులు తాళలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధర్నాలో యూనియన్ నాయకులు ఒమ్మి సైదులు, కే రాంబాబు, శ్రీను, ప్రసాద్, నరేష్, నాయుడు, మురళి, పవన్, గంగాధర్, తాకాసి వేంకటేశ్వరరావు, కోరిబిల్లి శంకర్రావు పాల్గొన్నారు.

ఎంపీ సత్యవతికి యుటిఎఫ్ అభినందనలు

ప్రజాశక్తి-అనకాపల్లి : మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిన సందర్భంగా యుటిఎఫ్ అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు వత్సవాయి శ్రీలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయి, ఆడిట్ కమిటీ సభ్యులు గేదెల శాంతి దేవి శనివారం అనకాపల్లి ఎంపీ డాక్టర్ బివి.సత్యవతిని కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ మహిళా బిల్లు ఆమోదం పొందడం శుభపరిణామమే అయినప్పటికీ, దాని అమలు 2029 తర్వాత చేయడం వలన ఆ బిల్లు అమలులో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఈ బిల్లు సత్వరమే అమలు జరిగేలా చూడాలని కోరారు.

గొన్న కాలేజీలో ఘనంగా గణపతి నిమజ్జనం

ప్రజాశక్తి - పరవాడ : మండలంలోని గొన్న ఇంజనీరింగ్ కళాశాలలో గణపతి నిమర్జనం కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాయకుని లడ్డూ వేలం పాట నిర్వహించగా, సిఎస్‌సి డిపార్ట్మెంట్ వారు దక్కించుకున్నారు. గణనాయకుని ఊరేగింపులో విద్యార్థులందరూ ఆనంద ఉత్సాహాలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గొన్న కళాశాల యాజమాన్య ప్రతినిధులు, ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయ విద్యపై నైపుణ్యం పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి- సబ్బవరం : మండలంలోని స్థానిక దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం 16వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం వర్సిటీ ఉపకులపతి ఆచార్య శ్రీసుధ 16 ఏళ్ల వర్సిటీ ప్రగతిని వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది టివిఎస్‌కె కనకరాజు హాజరై ప్రసంగించారు. న్యాయ విద్యలో విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. గ్లోబలైజేషన్ వల్ల ప్రతి రంగంలో లాగే లా కోర్స్ అధ్యయనంలోనూ అనేక రకాల మార్పులు వచ్చాయన్నారు. ప్రత్యేకంగా ఒక కార్పొరేట్ రంగం, ఆర్బిట్రేషన్ రంగంలో స్పెషలైజేషన్ చేసినవారికి చాలామంచి అవకాశాలు ఉన్నాయన్నారు. ఆదిశలో విద్యార్థులు ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పి.జోగినాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉక్కు రక్షణ యాత్రను జయప్రదం చేయండి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రభావతి తదితరులు

ప్రజాశక్తి- విలేకర్ల యంత్రాంగం

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ ఉక్కు పరిరక్షణ యాత్ర పేరుతో సిపిఎం చేపట్టిన ఉత్తరాంధ్ర బైక్ యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ జిల్లాలో పలు చోట్ల శనివారం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనకాపల్లిలో పాదయాత్ర చేపట్టారు.

మునగపాక రూరల్ : ఈనెల 27వ తేదీన ఎలమంచిలి నియోజకవర్గంలో జరగనున్న స్టీల్‌ప్లాంట్ రక్షణ యాత్ర బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్థానిక మెయిన్ రోడ్‌లోని ప్రజాసంఘాల కార్యాలయంలో శనివారం వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ బంగారు బాతు లాంటి స్టీల్ ప్లాంట్‌ను కేంద్ర బిజెపి ప్రభుత్వం తెగ నమ్మాలనుకోవడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్.బ్రహ్మాజీ, కాండ్రేగుల రాము, టెక్కలి జగ్గ అప్పారావు పాల్గొన్నారు.

కశింకోట : ఉక్కు రక్షణ యాత్ర గోడపత్రికను శనివారం కశింకోటలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు దాకారపు శ్రీనివాసరావు, డిడి.వరలక్ష్మి మాట్లాడుతూ బైక్ యాత్ర ముగింపు సందర్భంగా ఈ నెల 29న సాయంత్రం 4 గంటలకు స్టీల్ ప్లాంట్ దీక్షా శిబిరం వద్ద జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యు.సత్తిబాబు, జి.లోవరాజు, జి .దొరబాబు, పి. అప్పారావు, జి .సత్తిబాబు, ఎస్. శ్రీను, డి. సత్య రావు, ఆర్. శ్రీను, ముఠా కార్మికులు పాల్గొన్నారు.

సబ్బవరం : స్థానిక దుర్గమాంబ ముఠా కళాసీ సంఘ కార్యాలయంలో ఉక్కు రక్షణ యాత్ర పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బి. ప్రభావతి మాట్లాడుతూ ఉత్తరాంధ్రకు తలమానికంగా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కారు చౌకగా కార్పొరేటర్లకు ధారాదత్తం చేయడానికి ప్రయత్నించడం దారుణమన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఉప్పాడ సత్యవతి, పప్పుల కోటి, మొల్లేటి గౌరీశ్వరరావు, కె. కోటేశ్వరరావు, ముఠా కళాసీ సంఘ అధ్యక్షుడు బర్ల రమణ పాల్గొన్నారు.

కరపత్ర ప్రచారం

అనకాపల్లి : విశాఖ ఉక్కు పరిరక్షణ బైక్ యాత్రపై అనకాపల్లి గవరపాలెం పార్క్ సెంటర్ నుంచి పివిఆర్ నాయుడు, పల్లపు వీధి, అరుంధతి నగర్ పీలా వెంకటరెడ్డి నాయుడు వీధి, దాసరగెడ్డ రోడ్డు తదితర ప్రాంతాల్లో సిపిఎం నాయకులు శనివారం పాదయాత్ర చేస్తూ ఇంటింటికి కరపత్రాలు పంచుతూ విస్తృత ప్రచారం చేశారు. ఈ పాదయాత్రను సీల్‌ప్లాంట్ మాజీ ఉద్యోగి దాడి శివరామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు ఎ.బాలకృష్ణ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న స్టీల్ ప్లాంట్‌ను తిరిగి పోరాటాల ద్వారానే పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం అనకాపల్లి మండల కన్వీనర్ గంటా శ్రీరామ్, ఎంసి శాఖ కార్యదర్శి పెంటకోట శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.శంకరరావు, మండల కమిటీ సభ్యులు కాళ్ళ తేలయ్యబాబు, బొప్పే ఉమామహేశ్వర రావు, బుగిడి నూకప్పారావు పాల్గొన్నారు.

రాంబిల్లి : బైక్‌యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు శనివారం కరపత్ర ప్రచారం చేశారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు శ్రీనివాసరావు

విద్యార్థులతో మాట్లాడుతున్న రాము

ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి జి దేవుడు నాయుడు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

అచ్యుతాపురం : స్టీల్ ప్లాంట్ పరిరక్షణకై చేపట్టిన ఉక్కు రక్షణ యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం అచ్చుతాపురం మండల కన్వీనర్ ఆర్ రాము విద్యార్థులకు పిలుపునిచ్చారు. అచ్చుతాపురంలో విద్యార్థులను, కార్మికులను, యువకులను శనివారం ఆయన కలిశారు. కరపత్రాలు పంపిణీ చేసి బైక్ యాత్రలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమణ, మోహన్, వెంకటేష్, ప్రమీల, బాబులు పాల్గొన్నారు.

ప్లకార్డుల ప్రదర్శన

సీతమ్మధార : విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం సిపిఎం చేపట్టిన బైక్‌యాత్ర ఈ నెల 29న కూర్మన్నపాలెంలో ముగుస్తుందని, ఈ సందర్భంగా దీక్షా శిబిరం వద్ద నిర్వహించే బహిరంగసభను జయప్రదం చేయాలని సిపిఎం అక్కయ్యపాలెంజోన్ కార్యదర్శి రాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు అక్కయ్యపాలెం నర్సింహనగర్ రైతుబజార్ వద్ద ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్టీల్‌ప్లాంట్ అమ్మకం ఆపాలని, ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని, నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న 5000 పోస్టులను భర్తీ చేయాలని, ప్లాంట్ నిర్వహణకు రూ.5000 కోట్లు ఇవ్వాలన్న డిమాండ్లతో సిపిఎం ఆధ్వర్యాన 1150 కిలోమీటర్ల బైక్ యాత్ర ఉత్తరాంధ్ర అంతా తిరుగుతుందన్నారు. స్టీల్‌ప్లాంట్ సమస్య రాజకీయ పార్టీలకు అజెండాగా మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌరీష్, అప్పలరాజు, యేసు పాల్గొన్నారు.

ల్యాండ్ పూలింగ్ బాధితుల నిరసన

ప్రజాశక్తి- అనకాపల్లి : ల్యాండ్ పూలింగ్‌లో భూమి కోల్పోయిన కుంచంగి, కూండ్రం, రొంగలివానిపాలెం రైతులు శనివారం సంబంధిత భూముల్లో నిరసన వ్యక్తం చేశారు. తమ గ్రామాల నుంచి 350 ఎకరాలు ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ చేపట్టిందని, తమకు ఎకరాకు 36 సెంట్లు చొప్పున ఇచ్చి భూమి హక్కు పత్రాలు ఇస్తామని ఇచ్చిన హామీ మూడు సంవత్సరాలైనా అమలు చేయలేదని పేర్కొన్నారు. ప్రస్తుత జీవో ప్రకారం ప్రతి రైతుకు ఎకరాకు 36 సెంట్లు భూమిని కేటాయించాలని కోరుతూ భూములు కోల్పోయిన స్థలంలోనే నిరసన కార్యక్రమాలను చేపట్టారు. తమకు ఫల సాయం ఇచ్చే పట్టా భూములను లాక్కొని, తీవ్ర నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం సరికాదన్నారు. ఇప్పటికే తాము ఇచ్చిన భూముల్లో గృహ నిర్మాణాలు జరుగుతున్నాయని, తమకు సర్వహక్కులతో తమ వాటా భూములను ఇచ్చేవరకు ఎటువంటి కార్యకలాపాలు చేపట్టవద్దని స్పష్టం చేశారు. దీనిపై తక్షణమే స్పందించకపోతే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని పట్టాదారులు తేల్చి చెప్పారు.

ప్రత్యేక కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు

ప్రజాశక్తి- అనకాపల్లి : ప్రత్యేక కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడాలని జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం నెలవారీ నేర సమీక్షా సమావేశం ఆయన నిర్వహించారు. దర్యాప్తులో ఉన్న సాధారణ, తీవ్రమైన కేసులు, ప్రాపర్టీ కేసులు, పోక్సో యాక్ట్ కేసులు, 174 సిఆర్‌పిసి కేసులు, గంజాయి కేసులు, మిస్సింగ్ కేసులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి, ఆయా కేసుల్లో దర్యాప్తు పెండింగులో ఉండడానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు నేషనల్ హైవే, స్టేట్ హైవేలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరణ, నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారు, హెల్మెట్ ధరించని వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా విధులలో ప్రతిభ కనబరిచిన 35 మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు, నగదు రివార్డులతో జిల్లా ఎస్పీ సత్కరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు బి.విజయ భాస్కర్, పి.సత్యనారాయణరావు, అధిరాజ్ సింగ్ రాణా, డీఎస్పీలు వి.సుబ్బరాజు, పి.శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్లు లక్ష్మణ్ మూర్తి, చంద్రశేఖర్, అప్పలనాయుడు, వెంకటరావు, ఎస్సైలు రమణయ్య, ప్రసాద్, అప్పన్న భీమరాజు, రఘువర్మ పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్ పరిశీలన

ప్రజాశక్తి- అనకాపల్లి : నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి రాజకీయ పార్టీల నేతలతో కలిసి శనివారం స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. ఈ పర్యటనలో ఎన్నికల సూపరింటెండెంట్ ఆర్డీవో చిన్నికృష్ణ, గొర్లె సూరిబాబు (వైసిపి), జి.చెన్నారావు (బిఎస్‌పి), సిహెచ్.నాగేశ్వరరావు (బిజెపి), బి.శ్రీనివాసరావు (టిడిపి), కే హరినాథ్ బాబు (ఆప్), ఐఆర్. గంగాధర్ (కాంగ్రెస్), ఆర్.శంకరరావు (సిపిఎం) తదితరులు పాల్గొన్నారు.

బొజ్జన్న కొండ సందర్శన

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి ఎంపీ డాక్టర్ బివి.సత్యవతి చొరవతో బొజ్జన్న కొండ అభివృద్ధికి నిధులు మంజూరైన నేపథ్యంలో ఆదివారం జరగనున్న శంకుస్థాపన సందర్భాన్ని పురస్కరించుకుని పలు బౌద్ధ సంఘాల ఆధ్వర్యాన బిఎస్ఐ రాష్ట్ర అధ్యక్షులు యెలిచెర్ల హరిబాబు, బౌద్ధాభిమానులు శనివారం సందర్శించారు. ముందుగా బొజ్జన్న కొండ రహదారి ప్రధాన మెట్ల వద్ద బుద్ధుని ఆశీస్సులు కలగాలని హరిబాబు, ఇతర బౌద్ధ సంఘాల ప్రతినిధులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. కార్యక్రమంలో స్థానిక సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం, బిఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి వై.వి.దుర్గారావు, విశాఖ బౌద్ధ సంఘాల సమాఖ్య కార్యదర్శి బోర వేణుగోపాల్ గౌతమ్, స్థానిక జిల్లా అధ్యక్షులు నేలపూడి బాలరాజు, ఉపాధ్యక్షులు పల్లా బాబ్జి పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం

ప్రజాశక్తి - కశింకోట : యోగా ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని మండలంలోని కన్నూరుపాలెం ఆయుర్వేద వైద్య అధికారి లావణ్య అన్నారు. కన్నూరుపాలెం గ్రామంలో ఆరోగ్య శిబిరం శనివారం నిర్వహించారు. ఆయుర్వేద లేహ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యన్ సత్యారావు, ఎమ్ఎన్ఓ సిహెచ్ శివ, యోగా శిక్షకులు ఆర్ శ్రీను, పి సన్యాసి నాయుడు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి దేవస్థానం పాలకవర్గం బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక దేవునిగుమ్మం శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి పదవీ బాధ్యతల ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం ఆలయ ప్రాంగణంలో జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్‌గా సకలా రాజ్యలక్ష్మి గోవిందరావు, ధర్మకర్తలుగా శ్రీధరాల కోమలి, సుంకర వెంకటేశ్వరరావు, ఉమ్మిని పైడిరాజు, రాజాన లక్ష్మి, సూరిశెట్టి చిన సన్యాసిరావు, బెల్లాన అనురాధ, ఆలయ ప్రధాన అర్చకులు పులకండం గిరిబాబు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఎం శ్రీధర్, ఈవో కీర్తి ఆదినారాయణ, ఎన్టీఆర్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ జి రామ్మూర్తి, నూకాంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, వైసిపి పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, నాయకులు జాజుల రమేష్, బొడ్డేడ శివ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా దినోత్సవం

ప్రజాశక్తి - యలమంచిలి : స్థానిక గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో శనివారం జాతీయ సేవా దినోత్సవం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ఉండవలసిన లక్షణాలు, పాటించవలసిన బాధ్యతలు గురించి ప్రిన్సిపాల్ డాక్టర్ పి.చంద్రశేఖర్ వివరించారు. సేవా దినోత్సవం ప్రాముఖ్యత, విద్యార్థుల పాత్ర గురించి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ చిట్టిబాబు తెలియజేశారు. అనంతరం పట్టణ వీధుల్లో జరిగిన ర్యాలీలో ప్లాస్టిక్ అనర్ధాల గురించి, మొక్కల ఆవశ్యకత గురించి ప్లకార్డులు ప్రదర్శించారు. ఆర్టీసీ బస్‌కాంప్లెక్ ప్రాంగణాన్ని చీపుళ్లతో తుడిచి పరిశుభ్రం చేశారు. వైస్ ప్రిన్సిపల్ రేఖా రామారావు, అధ్యాపకులు పిఎస్.జగ్గారావు, పాల్గొన్నారు.

టిడిపి నేతల నిరసనలు

నర్సీపట్నంలో నిరసన చేపడుతున్న మహిళా నేతలు

ప్రజాశక్తి - యంత్రాంగం:టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుపై పెట్టిన కేసులకు నిరసనగా టిడిపి నేతలు నిరసనలు కొనసాగించారు. అనకాపల్లి, విశాఖలో జిల్లాల్లో ర్యాలీలు చేపట్టారు

నర్సీపట్నంటౌన్:చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి ఆధ్వర్యంలో స్థానిక శివాలయం, మరిడిమాంబ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అబీద్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ పురవీధుల్లో మహిళలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చింతకాయల పద్మావతి మాట్లాడుతూ,రాజకీయ కక్ష సాధింపుతోనే చంద్రబాబును అరెస్టు చేసారనీ ఆగ్రహించారు. స్కిల్ డెవలెప్మెంట్ స్కామ్ అంటూ ఆరోపణలు చేసి అక్రమ కేసులు పెట్టడం దారుణమన్నారు. స్కిల్ డెవలెప్మెంట్ శిక్షణతో లక్ష మంది యువతి, యువకులు ఉద్యోగాలు పొందారని తెలియజేశారు.

గొలుగొండ: మండలం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు ఆధ్వర్యంలో చీడిగుమ్మలలో ర్యాలీ చేపట్టారు. గ్రామంలో దుర్గాదేవి ఆలయంలో పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కె.ఎల్లవరం సర్పంచ్ కొల్లు రాంబాబు, చీడిగుమ్మల టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కామరెడ్డి గోవింద్, చోద్యం సర్పంచ్ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

నలుపు బెలూన్లతో టిడిపి నిరసన

అనకాపల్లి : టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులకు నిరసనగా శనివారం టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో నల్ల బెలూన్లతో నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ కెకెవిఎ.నారాయణరావు, మాదంశెట్టి నీలబాబు, బొలిశెట్టి శ్రీనివాసరావు, కాంద్రేగుల సత్యనారాయణ, ధనాల విష్ణు చౌదరి, మళ్ల గణేష్, కుప్పిలి జగన్ జనసేన నాయకులు దూలం గోపి, తాడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోస్ట్ కార్డు ఉద్యమం

వడ్డాది : బుచ్చయ్యపేట మండలం బంగారమెట్ట గ్రామంలో పోస్ట్ కార్డు ఉద్యమం శనివారం చేపట్టారు. చంద్రబాబు నిర్దోషి అని పోస్ట్ కార్డులను పంపించే కార్యక్రమం చేశారు. అనంతరం వినాయక మండపం వద్ద చంద్ర బాబు త్వరగా విడుదల కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్తుల తాతయ్య బాబు, ఎంపీటీసీ సభ్యుడు ఎల్లపు జగ్గారావు, నాయకులు దొండా శ్రీను, తమరాన దాసు, సాయం శేషు పాల్గొన్నారు.

భీమునిపట్నం : స్థానిక టిడిపి కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన దీక్షలు శనివారం నాటికి 14వ రోజుకు చేరాయి. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు పాసర్ల ప్రసాద్, గంటా నూకరాజు, జి.ఆనందబాబు, కార్పొరేటర్లు గాడు చిన్నికుమారిలక్ష్మి, పిల్ల మంగమ్మ, వరహానరసింహం తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో నిరసన తెలుపుతున్న నేతలు

పెందుర్తిలో బండారు, తదితరులు

పెందుర్తి : జివిఎంసి 97వ వార్డు సుజాతనగర్ కూడలి వద్ద టిడిపి, జనసేన నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష కొనసాగుతోంది. ఈ దీక్షనుద్దేశించి మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ, జగన్మోహన్‌రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, తమ పార్టీ అధికారంలోకి రాగానే ఆయనపై ఎన్ని స్కాములు ఉన్నాయో బయటకు తీస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దాట్ల మధు, శానాపతి శంకరరావు, పి.శ్రీనివాసరావు, జనసేన నాయకులు మధు, పార్వతి పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : 42వ వార్డు రైల్వే న్యూ కాలనీలో 27, 41, 42 వార్డుల నాయకులు, కార్యకర్తలు కళ్లకు నల్లని వస్త్రాలు కట్టుకొని నిరసన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ మాట్లాడారు. నాయకులు అల్లూరి సత్యనారాయణరెడ్డి, కె.వెంకట రమణారావు, ఐ.మధుబాబు పాల్గొన్నారు.

దేశంలోనే అతిపెద్ద నేరస్తుడు జగన్ : గంటా

దేశంలో అతిపెద్ద ఆర్థిక నేరస్తుడు జగన్మోహన్ రెడ్డి అని టిడిపి మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆరోపించారు. శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తనలాగే అందర్నీ జైలుకు పంపించాలని జగన్ భావిస్తున్నారన్నారు. తండ్రిని బయటకు తీసుకొచ్చేందుకు లోకేష్ ఢిల్లీలో ఉంటే భయపడి దాక్కున్నారని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నజీర్, ఉత్తర ఇంచార్జ్ చిక్కాల విజయ్ పాల్గొన్నారు.

పిచ్చి మొక్కలు తొలగిస్తున్న కంపెనీ ఉద్యోగులు

హెటిరో ఆధ్వర్యాన శ్రమదానం

ప్రజాశక్తి -నక్కపల్లి:హెటిరో ఆధ్వర్యాన వారానికి ఒకరోజు శ్రమదానం కార్యక్రమం చేపట్టనున్నట్లు కంపెనీ ప్రతినిధులు రాజారెడ్డి, ఎస్.కుళ్ళాయిరెడ్డి, ఎం సుబ్బారెడ్డి వెల్లడించారు.నక్కపల్లి 50 పడకల ఆసుపత్రి బయట ఆవరణలో శనివారం కంపెనీ ఉద్యోగులు, సిబ్బంది శ్రమదానం చేపట్టారు. గడ్డి, పిచ్చి మొక్కలు, చెత్త తొలగించారు.ఆసుపత్రి ఆవరణంలో మొక్కలు నాటి, ఆహ్లాదకరంగా ఉండే విధంగా గార్డెన్ తయారు చేస్తామన్నారు. ఇకనుండి ప్రతి శనివారం ఆసుపత్రి తో పాటు

,ప్రభుత్వ పాఠశాలల నందు కూడా శ్రమదానం చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.సి ఎస్ ఆర్ ఫండ్స్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నక్కపల్లి సిహెచ్‌సికి 50 లక్షల వ్యయంతో వైద్య పరికరాలు, యంత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఆసుపత్రి ఆవరణంలో ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ ఈశ్వర్ ప్రసాద్, ఉప సర్పంచ్ వీసం రాజు, కంపెనీ ప్రతినిధులు మూర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు .

ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

బాధితునికి రూ.50 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని మత్స్యకార గ్రామమైన రాజయ్యపేట చెందిన మత్స్యకారుడు దైలపల్లి అప్పన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విశాఖలో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.అప్పన్న వేటకు వెళుతూ కుటుంబాన్ని పోషించుకునేవాడు .చాలా నిరుపేద కుటుంబం. కనీసం వైద్యం చేయించుకునేందుకు కూడా డబ్బులు లేని పరిస్థితి. ఇది చూసి ఆ గ్రామానికి చెందిన టిడిపి శ్రేణులు చలించి అప్పన్న వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు శనివారం ఆసుపత్రికి వెళ్లి అప్పన్నను పరామర్శించి, ధైర్యం చెప్పారు.వైద్య ఖర్చు నిమిత్తం రూ.50 వేల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు.చెక్కును అందజేసిన వారిలో పిక్కి శ్రీనివాసరావు, తెలుగు యువత అధ్యక్షులు పిక్కి రాంబాబు, వార్డ్ మెంబర్ పిక్కి కామేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, సొసైటీ ప్రెసిడెంట్ పిక్కి కోదండరావు, పిక్కి కాశీ, సుదుల శ్రీను పాల్గొన్నారు.

పట్టాపాస్ పుస్తకం ఇస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

భూ హక్కు పట్టాల పంపిణీ

ప్రజాశక్తి -ఎస్.రాయవరం: మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు చేతుల మీదగా శనివారం భూ హక్కు భూ రక్ష శాశ్వత పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, రీసర్వే లో జరిగిన భూములకు సరిహద్దురాళ్ళు కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.ప్రభుత్వం పలు పథకాలు రైతులు, ప్రజలకు ప్రవేశ పెడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కే విజయ్ కుమార్,. డిప్యూటీ తహసిల్దార్ వైస్ శ్యామ్ కుమార్, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ నారాయణరావు, ఆర్ఐ వినయ్, వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు, ఎంపిపి అప్పన్న, కొణతాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బల్క్‌డ్రగ్ యూనిట్లను అడ్డుకుంటాం

ప్రజాశక్తి -నక్కపల్లి:ప్రాణాంతకరమైన బల్క్ డ్రగ్ యూనిట్లను నక్కపల్లి ప్రాంతంలో ఏర్పాటు చేస్తే అడ్డుకుంటామని తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, టిడిపి శ్రేణులు హెచ్చరించారు. టిడిపి శ్రేణులు శనివారం బల్క్ డ్రగ్ యూనిట్లను వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. తహసీల్దార్ అంబేద్కర్ కు బల్క్ డ్రగ్ యూనిట్లు ఏర్పాటు చేయొద్దని కోరుతూ వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ, నక్కపల్లి ప్రాంతంలో సుమారు 2వేల ఎకరాల్లో ప్రమాదకర రసాయనాలను ఉత్పత్తి చేసే బల్క్ డ్రగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తామంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.బల్క్ డ్రగ్ యూనిట్ లను కాకినాడ ప్రాంత ప్రజలు వ్యతిరేకిస్తే నక్కపల్లి ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రసాయనతుల్య పరిశ్రమలను పల్లెల్లో ఏర్పాటు చేసి నాశనం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఉపాధినిచ్చే కాలుష్య రహిత పరిశ్రమలకు తాము వ్యతిరేకం కాదని, ప్రజల ఆరోగ్యం ఉపాధిని దెబ్బతీసే రసాయన పరిశ్రమలను పూర్తిగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు.ఈ ప్రాంత ప్రజల అభిప్రాయాల్ని పరిగణనలోకి తీసుకోకుండా బల్క్ డ్రగ్ యూనిట్లు నెలకొల్పాలని చూస్తే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గింజాల లక్ష్మణరావు, అయినంపూడి అప్పలరాజు, పిక్కి సత్తియ్య, నానేపల్లి రాఘవ, ఏరిపిల్లి అప్పలరాజు, సూరకాసుల గోవింద్, సూరకాసుల పెదకాపు, అడ్డూరి లోవరాజు,పెద్దిరెడ్డి రమేష్, మీసాల బాబులు, కొప్పిశెట్టి వీరబాబు,పల్లా రాంబాబు, పల్లా నాగరాజు, అల్లాడ తాతారావు, పుణ్యమాంతుల బాబ్జి, గోపి పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న టిడిపి శ్రేణులు

రక్తదానంపై యువకుడు సైకిల్ యాత్ర

ప్రజాశక్తి-నక్కపల్లి:రక్తదానం చేయండి - ప్రాణదాతలు కండి అంటూ ఓ యువకుడు చేపట్టిన సైకిల్ యాత్ర నక్కపల్లి మీదుగా రావడంతో ఆ యువకుడును పలువురు అభినందించారు. అస్సాం నుండి పంచానామ్ ఖలీతా అనే యువకుడు రక్తదానంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి దేశ యాత్ర చేపట్టాడు. శనివారం నక్కపల్లి మీదుగా పంచానామ్ ఖలీతా సైకిల్ యాత్ర సాగింది.సైకిల్ కు జాతీయ జెండాతో పాటు, డొనేట్ బ్లడ్ సేవ్ లైఫ్ అనే ఫ్లెక్సీని కట్టి తన సైకిల్ యాత్ర ను కొనసాగిస్తున్నాడు. ఆ యువకుడు చేపట్టిన యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది. పంచానామ్ ఖలీతా ను డాక్టర్ కిషోర్ కుమార్ కలిసి యాత్ర వివరాలు అడిగి తెలుసుకుని, అభినందనలు తెలిపారు.

యాత్ర చేపడుతున్న యువకుడు

అంగన్‌వాడీల ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గొలుగొండ:అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, గ్రాడ్యుటీ అమలు, ఇతర సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 25న విజయవాడలో సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు సంస్థ అంగన్వాడీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సామూహిక ధర్నా చేస్తున్నామని మండల నాయకులు మంగ తెలిపారు. ఈ మేరకు శనివారం ధర్నా నోటీసును అధికారులకు అందజేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

నోటీసు అందజేస్తున్న అంగన్‌వాడీలు

తిరువీధి సేవ నిర్వహిస్తున్న అర్చకులు

వైభవంగా వసంతోత్సవం

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని ఉపమాక వెంకన్న ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం వసంతోత్సవ వేడుక వైభవంగా జరిగింది. ముందుగా ఆలయ అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తుల తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం దాతల సహకారంతో వెయ్యి మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. స్వామి వారిని గరుడ వాహనంపై గ్రామ తిరువీధి సేవ వైభవోపేతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అర్చకులు సంకర్షణ పల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు, పీసపాటి వేంకట శేషాచార్యులు, భాగవతం గోపాలాచార్యులు పాల్గొన్నారు.

రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి

వేంపాడులో ఆయుష్ ఆరోగ్య మేళా

ప్రజాశక్తి -నక్కపల్లి :మండలంలోని వేంపాడులో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆయుర్వేద ఆస్పత్రి ఇన్చార్జి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అభినయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఆయుష్ ఆరోగ్య మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ ఏడిద సూకరత్నం, పీఏసీఎస్ పర్సన్ ఇన్చార్జి అయినంపూడి మణిరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అభినయ్ కుమార్ మాట్లాడుతూ, వేంపాడు హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ఆయుష్ ఆరోగ్య మేళా మరో పది రోజులు ప్రజలకు అందుబాటులో వుంటుం దన్నారు. ఈ సేవలను సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. పలువురు రోగులను పరీక్షించి మందులను అందజేసారు. వేంపాడు ఆయుర్వేద ఆస్పత్రిలో త్వరలో లాబ్ సదుపాయం కూడా వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, యోగా టీచర్లు కె.పార్వతీదేవి, రాంబాబు పాల్గొన్నారు..

ఇసుక బళ్లు, ట్రాక్టర్ సీజ్

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని తాండవ పరివాహక ప్రాంతం నుంచి విప్పలపాలెం, చోద్యం మీదుగా ఇసుకను తరలిస్తున్న 23నాటు బళ్లు, ఆరు ఖాళీ నాటు బళ్లతో పాటు ఒక ట్రాక్టర్ను సీజ్ చేయడం జరిగిందని మండల ఇన్చార్జ్ తహశీల్దార్ జి.ఆనంద్ తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు సిబ్బంది కలిసి దాడి చేసి నాటుబళ్లను, ట్రాక్టర్ను కేడీపేట పోలీస్స్టేషన్కు తరలించినట్లు తెలిపారు.

సీజ్ చేసిన నాటు బళ్లు

ఇసుక బళ్లను విడిచిపెట్టాలి

గొలుగొండ:నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ గొలుగుండ మండలం పరిధిలో విప్పలపాలెం, చోద్యం నదీ పరివాహక ప్రాంతంలో సీజ్ చేసిన ఎడ్ల బళ్లను విడిచి పెట్టాలని జిల్లా ఎడ్ల బండ్ల కార్మిక సంఘం(సిఐటియు) జిల్లా కన్వీనర్ అడిగర్ల రాజు డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ, తక్షణమే కట్టిన కేసులు కొట్టివేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతం రైతాంగా వ్యవసాయం లేక బతుకుతెరువు కోసం ఎడ్లబండ్లతో ఇసుక తోలి జీవనం పొందుతున్నారన్నారు. ఈ విషయాన్ని అధికారులు గమనించాలన్నారు. ఇసుక, మట్టి, మైనింగ్ మాఫియాలను వదిలేసి బతుకు తెరువ కోసం ఇసుక తోలుతున్న ఎడ్లబళ్ల రైతులపై రుజుం ప్రదర్శించడం సరికాదన్నారు.

తీరానికి గండం !

దర్పణం

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

దాదాపు రెండు దశాబ్దాల కిందటి మాట. పరిశ్రమలొస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తమ పాలన కాలంలో చంద్రబాబు, రాజశేఖరరెడ్డి ప్రజలను నమ్మించడానికి ఏం చెప్పారో, ఇప్పుడు వైసిపి ప్రభుత్వం కూడా అవే మాటలు అటూఇటుగా ఆడుతోంది. ఇవేమీ ఆశ్చర్యం కల్గించే విషయాలు కావు. సంపన్నుల ప్రయోజనాలు కాపాడే ప్రభుత్వాలు, వాటి నాయకత్వాలు ఇంతకంటే మెరుగ్గా ఆలోచిస్తాయని, ప్రజారంజకంగా పాలిస్తాయని అనుకోలేం. ఇప్పటికే రసాయన పరిశ్రమల ఏర్పాటుతో తీరం విషవలయంగా మారింది. ఈ ప్రమాదం సరిపోదన్నట్లు మరో ప్రమాదాన్ని తెచ్చిపెట్టడానికి ప్రభుత్వం నిర్ణయంతీసుకుంది. కాకినాడ సెజ్ నుంచి నక్కపల్లి ప్రాంతానికి బల్క్ డ్రగ్ పార్కును తరలిస్తూ రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయంపై నక్కపల్లి ప్రాంత ప్రజల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. కాకినాడ సెజ్లో బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటుపై మత్స్యకారులు, రైతులు, పరిసర ప్రాంత ప్రజల నుంచి వచ్చిన వ్యతిరేకతతో ప్రభుత్వం వెనక్కు తగ్గి నక్కపల్లిలో ఈ పార్కు ఏర్పాటుకు నిర్ణయించింది. ఇక్కడ ప్రజలు అడగలేరనో, అడ్డుకోలేరన్న ధీమాయోగానీ అత్యంత మొండిగా ఈ ప్రాంత ప్రజల ప్రయోజనాలను దెబ్బతీసేందుకు ప్రభుత్వం సిద్ధపడింది. నక్కపల్లి ప్రాంతంలో బల్క్డ్రగ్ పార్కు వస్తే ఉపాధి మాటేమోగానీ మత్స్యకారుల జీవనోపాధి సవాల్గా మారుతుంది. పంట పొలాలపై ప్రభావం పడుతుంది. ప్రజల ఆరోగ్యాలు మరింత క్షీణించనున్నాయి.

హెటిరో డ్రగ్ కంపెనీ సముద్రంలో విడిచిపెడుతున్న వ్యర్థాలతో చేపల పునరుత్పత్తి తగ్గాక మత్స్యకారుల జీవనోపాధి ఎలా దెబ్బతిందో ఔషధ పరిశ్రమ అనుభవం చెబుతోంది. వాయు, జల కాలుష్యంతో పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్యాలు ఎలా పాడవుతున్నాయో వింటున్నాం. హెటిరో బాధ భరించలేక, రెండో పైప్లైన్ అనుమతులకు వ్యతిరేకంగా మత్స్యకారులు, స్థానికులు సుదీర్ఘకాలంగా పోరాటం నిర్వహిస్తున్నారు. ఔషధ పరిశ్రమలతో సముద్రంలో చేపల వేటలేక బతుకుదెరువు పోయిన మత్స్యకారుల జీవనోపాధికి ఎలా భరోసా కల్పించాలన్న ఆలోచన ప్రభుత్వంలో కన్పించడంలేదు. ఈ వినాశనం చాలదన్నట్లు తీరం నెత్తిన మరో బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటుకు సమాయత్తమవుతోంది. రాబోయే కాలంలో తీరం రసాయన వ్యర్థాల కేంద్రంగా మారనుంది. తద్వారా అనేక పర్యావరణ సమస్యలు తలెత్తనున్నాయి. సముద్రతీరమే కాదు, సహజ సంపద, వనరులు, ఖనిజాలను కొద్దిమంది వ్యక్తులకు ధారాదత్తం చేసేందుకు జరుగుతున్న ప్రయత్నంలో ప్రజల సమిష్టి ప్రయోజనాలను దెబ్బతీసేందుకు ఏ మాత్రమూ ప్రభుత్వాలు వెనుకాడ్డంలేదు. వినాశపు వికృత విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడే ప్రకృతి ప్రేమికులు, పర్యావరణ పరిరక్షకులు, అభివృద్ధికాముకులపై పరిశ్రమలకు వ్యతిరేకులన్న ముద్రవేయడం ప్రభుత్వాలకు పరిపాటిగా మారింది. సువిశాల తీరంలో ఏర్పడిన గంగవరం పోర్టు సహా పరవాడ ఫార్మా, అచ్యుతాపురం సెజ్లో ఏర్పడిన రసాయన, ఇతర పరిశ్రమలతో పెరిగిన కాలుష్యమెంతో, సాధించిన అభివృద్ధి ఏమిటో, స్థానికులకు కల్పించిన ఉపాధి ఏమిటో ప్రభుత్వం చెప్పాలి. పరిశ్రమల్లో నిర్వాసిత కుటుంబాలకు, స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు ఎందుకు కల్పించలేకపోయిందో ప్రజలకు వివరించాలి. అచ్యుతాపురం సెజ్లో శ్రీలంకకు చెందిన బ్రాండిక్స్ కంపెనీకి ఎకరా రూపాయి చొప్పున వెయ్యి ఎకరాలు ఇచ్చినప్పుడు స్థానికులకు కల్పిస్తామన్న 60 వేల ఉద్యోగాలు ఇంతవరకూ ఎందుకు ఇవ్వలేదో ఈ ప్రాంత ప్రజలకు, నిరాశ్రయ నిర్వాసిత బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సమాధానం ఇవ్వాలి. సముద్ర తీరానికి, ప్రజల నివాసాలకు మధ్య భూభాగాన్ని కార్పొరేట్, పారిశ్రామికాధిపతులకు కట్టబెట్టడం కోసం మత్స్యకారుల మనుగడను, ప్రజల జీవితాలను, పర్యావరణాన్ని దెబ్బతీసే చర్యలకు దిగితే ప్రజల శ్రేయస్సు, అభివృద్ధిని కోరుకొనేవారెవరూ ఆమోదించరు. అంగీకరించరు.

దళితుల హక్కులపై పోరుబాట

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: దళిత ప్రతినిధులంతా ఏకమై హక్కులు కాపాడుకోవడం కోసం పోరుబాట సాగించాలని తీర్మానం చేశారు. శనివారం స్థానిక కృష్ణా పేలస్ లో విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులు ఎం.అప్పలరాజు అధ్యక్షతన దళిత సేవా పరిరక్షణ (డిఎస్పి) దళిత కులాల సంక్షేమ సేవా సంఘం (డికెఎస్ఎస్)ఆధ్వర్యంలో జోనల్ స్థాయి దళిత డెలిగేట్స్ కాన్ఫరెన్స్ జరిగింది. దళితులు, గిరిజనుల రిజర్వేషన్స్, అట్రాసిటీ చట్టం అంశాలపై ప్రతినిధులంతా తమ అభిప్రాయాలను వ్యక్త పరిచారు. ఈ అభిప్రాయాలను ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలని కాన్ఫరెన్స్ తీర్మానం చేసింది. నాయకులు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిట్ల రాజు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, ఐదవ షెడ్యూల్ సాధన సమితి నాయకులు చీడిపల్లి తలుపులు, డి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు యాదగిరి దాసు, ప్రధాన కార్యదర్శి రేబాక మధుబాబు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న దళిత నేతలు

ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్పర్సన్

జగనన్న చేయూత క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: మున్సిపాలిటీ పేదరిక నిర్మూలన సంస్థ, మెప్మా ఆధ్వర్యంలో స్థానిక ఐదు రోడ్ల జంక్షన్లో బాల వినాయకుడి గుడి వద్ద జగనన్న చేయూత పథకం ద్వారా ఆహా క్యాంటీన్ ఏర్పాటు చేశారు. ఈ ఆహా క్యాంటీన్ను మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇక్కడ లెమన్ రైస్, పెరుగు అన్నం, వెజ్ బిర్యానీ తదితర ఆహార పదార్థాలను రుచికరంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల వినాయక దేవాలయ చైర్మన్ దేవత అరుణ, మెప్మా ఇన్చార్జి సిఎంఒ సందీప్, సిఠ రవి, రమా, ఆర్పీలు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

25న మండల సమావేశం

ప్రజాశక్తి-దుంబ్రిగుడ: స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈనెల 25న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఉషారాణి తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఈ సమావేశానికి ప్రజా ప్రతిని దులు, అధికారులు హాజరు కావాలన్నారు.

సమగ్ర భూ సర్వేలో జాప్యం

ప్రజాశక్తి కోటవురట్ల:రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర భూ సర్వే మండల కేంద్రంలో మాత్రం నత్తనడకన సాగుతుంది. గత ఏడాది మే జూన్ నెలలో డ్రోన్ సర్వే ప్రారంభించారు 18 మాసాలు కావస్తున్న ఇప్పటికీ క్షేత్రస్థాయిలోనే సర్వే పనులు సాగుతూ ఉండటం విశేషం. గ్రామంలో ఏఏ భూములు ఎంత మేర ఉన్నాయన్న సమాచారం కూడా విలేజ్ సర్వేయర్ సక్రమంగా అందజేయక పోవడం మరో విశేషం. గ్రామంలో 2939.67 ఎకరాల విస్తీర్ణానికి సర్వే నిర్వహించాల్సి ఉండగా ఇందులో 2315 మంది ఖాతాదారులు ఉన్నారు, సరిహద్దు రాళ్లు సిద్ధం చేసి మూడు నెలలు కావస్తున్నా ఎక్కడ వేసిన రాళ్లు అక్కడే ఉన్నాయి. ఈ విషయంపై ఒక తహసిల్దార్ సోమశేఖర్ ను వివరణ కోరగా సర్వే దాదాపు పూర్తిగా వచ్చిందని ప్రస్తుతం తహసిల్దార్ లాగిన్ లో ఉన్నట్లు తెలిపారు రెవెన్యూ సిబ్బంది పని ఒత్తిడిలో ఉండడంతో సర్వే జాప్యం జరిగిన మాట వాస్తవమేనని గ్రామంలో అన్ని చిన్న కమతాలే ఉండడం మరో కారణమని అన్నారు. ఇప్పటికే చౌడువాడ, తంగేడు, లింగాపురం, గ్రామాలలో స్టోన్ ప్లాంటేషన్ పనులు జరుగుతున్నాయన్నారు. వచ్చే నెలాఖరు నాటికి మండల కేంద్రంలో సరిహద్దు రాళ్లు ఏర్పాటు పూర్తి అవుతుందని తెలిపారు. ఫోటో రైట్ అప్, ప్లాంటేషన్ కు సిద్ధంగా ఉంచిన సర్వే రాళ్లు...

సిద్ధం చేసిన సర్వే రాళ్లు

ప్రజల ఆరోగ్యమే పరమావధిగా సేవలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఎల్లవేళలా ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సును కాంక్షిస్తూ నిస్వార్థంగా సేవలు అందించే వ్యక్తుల్లో నర్సులు ఎంతో కీలకమని డాక్టర్ వైఎస్ఆర్ వైద్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ కె.బాబ్జీ అన్నారు. శనివారం సిరిపురంలోని వీఎంఆర్డిఎ చిల్డ్రన్స్ ఎరీనాలో నిర్వహించిన సెయింట్ లూక్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, శ్రీమతి విజయ లూక్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ గ్రాడ్యుయేషన్ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబ్జీ నర్సింగ్ విద్యను పూర్తి చేసిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణ పరమావధిగా సేవలు అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజు, కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్ కుమార్, పూర్వ సూపరింటెండెంట్ డాక్టర్ జి.అర్జున, ఏపి నర్సెస్ అండ్ మిడ్ వైఫ్ ఎఎన్ఎం అండ్ హెల్త్ విజిటర్స్ కౌన్సిల్ రిజిస్ట్రార్ ఆచార్య కె.సుశీల, కెజిహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి, సంస్థ చైర్పర్సన్ ఎం.విజయ లూక్, కరస్పాండెంట్ మమత ప్రసాద్, డైరెక్టర్ షాబిలా ప్రీతం, డైరెక్టర్ షైనీ సుమన్, డైరెక్టర్ ప్రీతమ్ లూక్ తదితరులు పాల్గొన్నారు.